మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు
# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 15 వెల - రూ 5:00
Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## బీఆర్ఎస్ మరో బిగ్ షాక్..

**సీఎం రేవంత్‌ను కలిసిన ఎంపీ పసునూరి దయాకర్**



హైదరాబాద్, మార్చి 15 (ప్రజా మంటలు): బీఆర్ఎస్‌కు మరో ఎంపీ షాక్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ పసునూరి దయాకర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. వరంగల్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న పసునూరి, మరోసారి అదే సీటును ఆశించి భంగపడ్డారు. తిరిగి పోటీ చేయాలని విశ్వ ప్రయత్నం చేసినా ఫలించలేదు. ఇటీవల వరంగల్ నేతలతో మిగతా 2లో..

# ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో..
# కవిత అరెస్ట్



**కవిత ఫోన్లు, పీఏ ఫోన్లు స్వాధీనం చేసుకున్న ఈడీ**

**కవితను అరెస్ట్ చేసిన ఈడీ అధికారులు**

**విమానంలో కవితను ఢిల్లీకి తరలించే అవకాశాలు**



హైదరాబాద్, మార్చి 15 (ప్రజా మంటలు): భారాస ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో శుక్రవారం మధ్యాహ్నం నుంచి బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలోని 8మంది అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం అరెస్టు చేస్తున్నట్టు ప్రకటించారు. ఏ ప్రాతిపదికన అరెస్టు చేస్తారంటూ ఈడీ అధికారులను కవిత ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కవిత నివాసం వద్దకు భారాస కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కేంద్ర ప్రభుత్వం, ఈడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కవితను ఎందుకు అరెస్టు చేస్తున్నారో చెప్పలేదని భారాస లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, ఎన్నికల ముందు అరెస్టులు ఏంటని ప్రశ్నించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించారు. అరెస్టు విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పలువురు భారాస నేతలు కవిత నివాసం వద్దకు చేరుకున్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవితను అరెస్ట్‌కు ముందు ఇఆ అధికారులు.. ఆమెకు అరెస్ట్ వారంట్‌తో పాటు సెర్చ్ వారెంట్ ఇచ్చారు. దీనికి సంబంధించి కవితతో పాటు ఆమె కుటుంబ సభ్యులకు నోటీసులిచ్చినట్టు తెలిసింది. కవితను ఢిల్లీ తరలించే అవకాశముంది. ఆప్ నేతలకు సౌత్‌గ్రూపు రూ.100 కోట్లు హవాలా రూపంలో మిగతా 2లో..

## సుప్రీం కోర్టులో ఎమ్మెల్సీ కవిత ఛాలెంజ్ పిటిషన్ 2 లో

## కవిత అరెస్ట్ సక్రమమే

**ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్**

**పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు**

**స్పష్టం చేసిన ఇడి అధికారులు** 2 లో

## కవిత అరెస్ట్ - ఈడీ అధికారులతో కేటీఆర్ వాగ్వాదం

**ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్ట్ సరికాదు**

**ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను ప్రశ్నించిన కేటీఆర్** 2 లో

## ఈడీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు చుక్కెదురు 2 లో

## రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిన బీఆర్ఎస్ 2 లో



## 4% రిజర్వేషన్ కొనసాగిస్తాం

- ఇంటింటికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం
- అన్ని రంగాల్లో మైనారిటీలకు సముచిత స్థానం
- ఎల్బీ స్టేడియం ఇఫ్తార్ విందులో

**కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, మార్చి 15 (ప్రజా మంటలు): కాంగ్రెస్ హయాంలో ముస్లిం మైనారిటీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు.ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. "ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌లు రద్దు చేయడం ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మిగతా 2లో..

## ఎన్నికల ముందు బిజెపి హైడ్రామా

**మూడు ఎంపి సీట్లు గెలవాలన్న ప్లాన్**

**కవిత అరెస్ట్‌పై కోమటిరెడ్డి వ్యాఖ్యలు**



నల్గొండ, మార్చి 15 (ప్రజా మంటలు): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేస్తే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వ్యతిరేక ఓటుతో మూడు సీట్లు గెలవచ్చని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆశ పెట్టుకున్నారని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల షెడ్యూల్ వచ్చే ముందు కవిత ఇంటి మీద ఐటీ, ఈడీ, సీబీఐ పోలీసులతో మిగతా 2లో..




**షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం**

**నేటి మధ్యాహ్నం మీడియా సమావేశంలో ప్రకటన**

**షెడ్యూల్ వివరాలను వెల్లడించనున్న ఎన్నికల కమిషనర్లు**

న్యూఢిల్లీ,మార్చి15 (ప్రజా మంటలు): సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు రంగం సిద్ధం అయ్యింది. పార్లమెంటుతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగ ఆఉంది. ఈ మేరకు 16న శనివారం ఎన్నికల నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు. ప్రస్తుత లోక్‌సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మిగతా 2లో..

## ప్రజా నాడి




## సిఎం సెక్యూరిటీ నంబర్ ప్లేట్ల మార్పు

**టిఎస్ స్థానంలో టిజి తగిలింపు**

హైదరాబాద్,మార్చి15 (ప్రజా మంటలు): తెలంగాణలో శుక్రవారం నుంచి వాహననాల నెంబర్ ప్లేట్లను టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌కి సైతం అధికారులు నెంబర్ ప్లేట్లను మార్చారు. సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి వెహికిల్స్ కు టీఎస్ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను సెక్యూరిటీ సిబ్బంది తొలగించి వాటి స్థానంలో టీజీ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను బిగించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, మనోభావాలకు భిన్నంగా టీఎస్ పేరుతో వాహనాల రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుట్టిందనే కారణంతో కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీ మార్చివేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం నుంచి గెజిట్ నోటిఫికేషన్ నెంబర్లు రానున్నాయి. అయితే టీజీ సీరీస్ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాలకు మాత్రమే తప్పనిసరి చేయగా పాత వాహనాలకు మాత్రం పాత నెంబర్లే కొనసాగనున్నాయి.



## అమితాబ్‌కు అనారోగ్యం

**ఆస్పత్రిలో చేరిక**



ముంబై,మార్చి15 (ప్రజా మంటలు): ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చేర్చారు. ఆ ఆసుపత్రి వైద్యులు అమితాబ్‌కి ఆంజియోప÷–లాస్టీ చేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ సమాచారానికి సంబంధించి మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. సాధారణ వైద్య పరీక్షల్లో భాగంగానే ఆంజియోప్లాస్టీ జరిగిందని.. ప్రస్తుతం అమితాబ్ కోలుకుంటున్నారని పలు నివేదికలు పేర్కొన్నాయి. అయతే బిగ్‌బీ సోషల్‌మీడియాలో యాక్టివ్‌గానే ఉన్నారు. తాజాగా ఆయన 'ఎప్పటికీ కృతజ్ఞతతో' ఉంటా' అని రాసుకొచ్చారు. బహుశా తన అనారోగ్యానికి సంబంధించిన విషయాన్ని అభిమానులకు తెలియజేయడానికే అమితాబ్ ఇలా పోస్టు పెట్టి ఉంటారని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

## బిఎస్పీకి రెండు ఎంపి స్థానాలు

**నాగర్ కర్నూలు, హైదరాబాద్ కేటాయింపు**

**నాగర్ కర్నూలు నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ**

**ఇరు పార్టీల అంగీకారంతో కెసిఆర్ ప్రకటన**

మొదటి పేజీ తరువాయి

# ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో.. కవిత అరెస్ట్

ముడుపులిచ్చింది. తద్వారా మద్యం విధానం తమకు అనుకూలంగా ఉండేలా చూసుకుంది. అరుణ్‌పిళ్ళైకి క్రియేటివ్ డెవలపర్స్ భాగస్వాములు, రవిశంకర్ చెట్టి రూ.5 కోట్లకు హైదరాబాద్‌లో భూమి అమ్మారన్న ఆరోపణలున్నా వారెవరూ అరుణ్‌పిళ్ళైను కలవలేదు. ఈ ఒప్పందాన్ని ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ గ్రూప్‌నకు చెందిన శ్రీహరి చర్చలు జరిపి ఖరారు చేశారు. భూమి కొనుగోలు నిమిత్తం సంస్థకు ఒకరు డబ్బులు బదిలీ చేస్తారని చెప్పిన శ్రీహరి.. ఎవరు డబ్బులు బదిలీ చేశారనేది రవిశంకర్ చెట్టికి చెప్పలేదు. అయితే, ఎన్‌గ్రోత్ కాపిటల్ పేరుతో ఫీనిక్స్ గ్రూపునకు చెందిన శ్రీహరి ఆ భూమిని కొనుగోలు చేసినట్లు బుచ్చిబాబు తన వాంగ్మూలంలో చెప్పారు. ఆ సమయంలో ఫీనిక్స్ గ్రూపునకు సీవోవోగా శ్రీహరి ఉన్నారు. దీంట్లో కవిత భర్త అనిల్‌కుమార్ కూడా భాగస్వామి. కవిత తెలంగాణలో పెద్ద రాజకీయ నాయకురాలు కావడంతో మార్కెట్ రేటు కంటే తక్కువకే భూమి కొనుగోలు చేశారు. దీంతోపాటు కవిత మరో ప్రాపర్టీ కూడా కొనుగోలు చేశారు. 25వేల చదరపు అడుగుల ప్రాపర్టీకి సంబంధించిన పేపర్ వర్క్‌ను బుచ్చిబాబు, శ్రీహరి పూర్తిచేశారు. మార్కెట్ ధర చదరపు అడుగు రూ.1,760 ఉంటే రూ.1,260 మాత్రమే చెల్లించారు. కవితతో గణనీయమైన ఆర్థిక లావాదేవీలున్న వ్యక్తి రవిశంకర్‌తో భూమి కొనుగోలుకు చర్చలు జరిపినట్లు నిర్ధారణకు వచ్చాం. ఇండోస్పిరిట్స్‌లో కవిత తరఫున అరుణ్ పి÷-లళై ప్రతినిధిగా వ్యవహరించి రూ.32.86 కోట్లు అందుకున్నారు. పిళ్ళై సూచన మేరకు రూ.25.5 కోట్లు నేరుగా ఇండోస్పిరిట్స్ నుంచి పిళ్‌లై ఖాతాకు బదిలీ అయ్యాయి. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో మద్యం దుకాణం నిమిత్తం ఎన్‌వోసీ కోసం జీఎంఆర్ గ్రూపునకు చెందిన బీవీ నాగేశ్వరరావుతో మాగుంట రాఘవ, ఎంపీ ఎంస్ రెడ్డి చర్చలు జరిపారు. ఎంఎస్ రెడ్డి వాట్సాప్ సందేశాల ద్వారా ఇది వెల్లడైంది. వ్యాపారంలో భాగస్వాములై ఎన్‌వోసీ ఇవ్వాలని జీఎంఆర్‌ను కోరినట్లు తేలింది. ఇండోస్పిరిట్స్‌లో అరుణ్ పిళ్‌లై ప్రాక్సీ భాగస్వామి. ఇండోస్పిరిట్స్ నుంచి లాభాలు తన నుంచి కవితకు చేరడంపై అరుణ్‌పి÷-లళై సేట్‌మెంట్ల ద్వారా వెల్లడైంది.

ఏప్రిల్ 2022లో ఢిల్లీలోని ఓ హోటల్లో విజయ్‌నాయర్‌తో కవిత, అరుణ్‌పిళ్‌లై సమావేశమయ్యారు. వ్యాపార కార్యకలాపాలు కుంటుపడుతున్న నేపథ్యంలో చెల్లించాల్సిన లంచాలు రికవరీ చేయడంపై చర్చించారు. హోటల్ రికార్డుల దీన్ని ధ్రువీకరించుకున్నాం. దినేష్ ఆరోరా, అరుణ్‌పిళ్ళై వాంగ్మూలాలు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయి. కిక్‌బ్యాక్‌ల రూపంలో సొమ్ములు వెనక్కి మళ్లించే పనులను అభిషేక్ బోయినపల్లి, అరుణ్ పిళ్‌లై నిర్వహించినట్లు ఆడిటర్ బుచ్చిబాబు వాంగ్మూలమిచ్చారు. సౌత్‌గ్రూప్ నుంచి కిక్‌బ్యాక్‌లను విజయనాయర్ అందుకుంటున్నారన్నారు. విజయ్‌నాయర్‌కు డబ్బు అవసరమని బుచ్చిబాబు ఫోను నంబర్ల ద్వారా చేసిన వాట్సాప్ సందేశాల ద్వారా ధ్రువీకరణ అయింది. దీంట్లో 'వీ'కి డబ్బు కావాలి అంటే విజయ్‌నాయర్‌కు డబ్బు అవసరమని అర్థమని బుచ్చిబాబు తెలిపారు. ఢిల్లీ, హైదరాబాద్ హోటళ్లలో జరిగిన సమావేశాల్లో సౌత్‌గ్రూపు నుంచి విజయ్‌నాయర్‌కు డబ్బులు పంపడంపై ప్రధానంగా చర్చ జరిగినట్లు కూడా బుచ్చిబాబు తెలిపారు. క్రియేటివ్ డెవలపర్స్ ఖాతాకు డబ్బు మళ్లించడం కూడా బుచ్చిబాబు నోట్స్ ద్వారా తెలిసింది. కవిత తరఫున ఇండోస్పిరిట్స్ నుంచి వచ్చిన లాభాలను అరుణ్ పి÷-లళై అందుకొని ఆమె ఆదేశాల మేరకు పెట్టుబడులు పెట్టాల్సి ఉందని ధ్రువీకరణ అయింది. భూముల కొనుగోలులో శ్రీహరి సూచనల మేరకు కవిత తరఫున సొమ్ములు బదిలీ చేయడం వరకే పిళ్లై పాత్ర పరిమితమని తేలింది. అయితే, మే 2022 నుంచి రిజిస్టర్ కాకుండా ఉన్న భూమి 11.10.22న అరుణ్‌పిళ్లై భార్య పేరు మీద రిజిస్టర్ కావడం అరుణ్‌పి÷-లళై ప్రయోజనం కోసమేనని, కవితకు లాభదాయకం కాదని దర్యాప్తులో తేలింది. అరుణ్‌పి÷-లళై ఆదేశాల మేరకే ఇండో స్పిరిట్స్ నుంచి ఆంధ్రప్రభ పబ్లికేషన్స్, ఇండియా అహెడ్‌లకు రూ.కోటి, రూ.70 లక్షలు బదిలీ చేసినట్లు సమీర్ మహేంద్రు తెలిపారు. దీనికి మద్దతుగా ఎలాంటి రికార్డు లేదు. అయితే, అరుణ్ పిళ్ళై చెప్పినట్లుగా ఈ సంస్థలు ఇండో స్పిరిట్స్ లేదా అరుణ్ పిళ్‌లైకి ఎలాంటి ఈవెంట్ నిర్వహించలేదు. ఆయా సంస్థలకు ఇచ్చిన సొమ్ము ఇప్పటివరకూ వెనక్కి ఇవ్వలేదు. గౌతమ్ ముత్తాకు అరుణ్‌పిళ్‌లై బదిలీ చేసిన రూ.4.76 కోట్లు, అభిషేక్‌కు రూ.3.85 కోట్లు బదిలీ రుణం తిరిగి ఇవ్వమని చెప్పినప్పటికీ కాలక్రమేణా ఎలాంటి రుణం లేదని పిళ్ళై పేర్కొన్నారు.

# నేడు మోగనున్న ఎన్నికల నగారా

అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది. గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా ఎన్నికల నగారా మోగించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమైంది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సీఈసీ ప్రెస్ మీట్ నిర్వహించనుంది. ఈ మీడియా సమావేశంలో లోక్ సభ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయనుంది. ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. వీటితో పాటు జమ్మూ కశ్మీర్ లో కూడా అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ షెడ్యూ సిద్ధం చేస్తుంది. ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. గతంలో 2019 ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో నిర్వహించారు అధికారులు. ఇప్పుడు కూడా మునపటి విధానాన్నే ఫాలో అవుతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఎన్నికల ముందు బిజెపి హైడ్రామా

మోదీ, అమిత్ షా దాడి చేయించి అరెస్టు జేసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక నేతలను అరెస్టు చేసిన సమయంలో కవితను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల ముందు మోదీ, అమిత్ షా రైడ్స్, మ్యాచ్ ఫిక్స్ చేస్తున్నారని అన్నారు. మోదీ, కేడీ గల్లీలో కొట్లాడుకుంటారని ఢిల్లీలో దోస్తులవుతారని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్షల కోట్లకు పడగెత్తిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతు న్నారని తాము ప్రశ్నిస్తే ఇన్నాళ్లు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఇక తెలంగాణలో ఉండదని.. బీజేపీ రెండు ఎంపీ సీట్లను కూడా రాష్ట్రంలో గెలవదని అన్నారు. నల్లధనాన్ని పేదల బ్యాంకు ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ చెప్పారని ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ప్రతీ ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట తప్పారన్నారు. కుల, మత ఘర్షణల పేరుతో మళ్లీ మోదీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో తమకు 14 నుంచి 15 ఎంపీ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని.. సెక్యులర్ పార్టీనే అందరినీ సమానంగా పాలిస్తుందని చెప్పారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వేల కోట్లు ఖర్చు పెట్టి గెలవాలని చూసినా.. ప్రజలు తమను గెలిపించారని చెప్పారు. ఇండియా కూటమిలో రాహుల్ గాంధీనే ప్రధాని అవుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

## బీఆర్ఎస్ మరో బిగ్ షాక్..

సమీక్ష నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్.. ఎంపీ సీటును కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు కేటాయించారు. తనకు మరోసారి వరంగల్ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరినప్పటికీ అధిష్టానం పట్టించుకోకపోవడంపై పసునూరి దయాకర్ అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా మంత్రి కొండా సురేఖతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.

# 4% రిజర్వేషన్ కొనసాగిస్తాం

వల్ల కాదు. రిజర్వేషన్లు అమలు జరిగేలా చూసే బాధ్యత మాది. మైనారిటీ స్కూళ్లకు భవనాల కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు విడుదల చేసింది" అని రేవంత్ తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అసదుద్దీన్, షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# బిఎస్పీకి రెండు ఎంపి స్థానాలు

హైదరాబాద్,మార్చి15 (ప్రజా మంటలు):

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య పొత్తు కుదరింది. రెండు సీట్లలో బీఎస్పీ పోటీచేయనుంది. ఈ మేరకు ఇరు పార్టీల మధ్య పొత్తు ఖరారయింది. ఇందులో భాగంగా బీఎస్పీకి రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నాగర్‌కర్నూల్, హైదరాబాద్ ఎంపీ స్థానాలను బీఎస్పీకి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్ పోటీచేయనుంది. ఇప్పటికే 11 ఎంపీ స్థానాలకు తమ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేయాలని రెండు పార్టీలు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు బిఎస్పీ అధినేత్రి మాయావతి కూడా అంగీకరించింది. ఈ నెల 5న బీఆర్ఎస్ అధినేతతో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కూడా సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కూడా చర్చించుకున్నారు. కేవలం ఓట్లు, సీట్ల కోసమే కాకుండా భవిష్యత్తులో కూడా కలిసి పనిచేయాలనే నిర్ణయానికి వచ్చారు ఈ సందర్భంగా రాష్ట్రంలో బీఎస్పీతో కలిసి పనిచేసేందుకు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరంలేదని కేసీఆర్ స్పష్టంచేశారు. ఈ ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని భారత్ రాష్ట్ర సమితి, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నిర్ణయించాయి. ఈ మేరకు సీట్ల పంపకాలు కూడా పూర్తి చేసుకున్నాయి. ఇప్పటికే గులాబీ పార్టీ 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పుడు రెండుస్థానాలను బీఎస్పీకి ఇచ్చింది. అంటే ఇంకా నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేస్తారు. హైదరాబాద్‌లో ఎవరన్నది బిఎస్పీ ప్రకటించాల్సి ఉంది. ఇక్కడ బీఆర్ఎస్ నేతలు బీఎస్పీకి సహకరిస్తారు. మిగతా 15 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తారు.

ఇప్పటి వరకు ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల్లో చేవెళ్ల- కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్- కడియం కావ్య జహీరాబాద్- గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్- బాజిరెడ్డి గోరవర్ధన్ రెడ్డి, ఖమ్మం- నామా నాగేశ్వర్‌రావు

మహబూబాబాద్- మాలోత్ కవిత, కరీంనగర్- బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి- కొప్పుల ఈశ్వర్ మహబూబ్‌నగర్- మన్నె శ్రీనివాస్ రెడ్డి, మల్కాజ్‌గిరి- రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్- ఆత్రం సక్కులను ప్రకటించారు. ఈ చర్చల్లో భాగంగానే నాగర్ కర్నూలు బీఆర్ఎస్, బీఎస్పీ ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణ బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పోటీ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని తాము గౌరవిస్తున్నామని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ నేతలు ప్రకటించారు. బీఎస్పీ విజయం కోసం అందరం కలిసి కృషి చేస్తామన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి, హక్కులు కాపాడుకోవడానికి ఈ పొత్తు దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. వంద రోజుల కాంగ్రెస్ అసమర్థ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామన్నారు. రుణమాఫీని అటకెక్కించిందని... రుతుభరోసా ఆగిపోయిందన్నారు. మహిళలకు నెలకు రూ.2500, నిరుద్యోగులకు రూ.4000 భృతి పథకాల ఊసెత్తడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం భర్తీచేసిన 30 వేల ఉద్యోగాలకు నియామకపత్రాలు అందజేసి తామే ఇచ్చినట్లు కాంగ్రెస్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సాగునీళ్లు ఆగిపోయాయని.. తాగునీళ్లకు కరువొచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల మధ్య సమన్వయం లేదన్న బీఆర్ఎస్ నేతలు. అంతర్గత కలహాలతో కాంగ్రెస్ సతమతమ వుతుందని ఆరోపించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఓ ప్రకటనలో ... మంత్రులు, ముఖ్యమంత్రి పరస్పర విరుద్ధ ప్రకటనలతో ప్రజలను అయోమయంలో పడేస్తున్నారు. పదేళ్లలో పచ్చబడ్డ పాలమూరు మళ్లీ భీడు భూములతో దర్శనమిస్తుంది. కరెంటు కోతలతో రైతులు తల్లడిల్లు తున్నారు. అర్ధరాత్రి కరెంటు కోసం రైతులు పాట్లు పడుతున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఈ మార్పులను గడప గడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి అని విమర్శించారు. 'బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకోగలం. నాగర్ కర్నూలు ఎంపీ స్థానాన్ని గెలిపించి కేసీఆర్‌కి బహుమతిగా ఇద్దాం అని బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఈడీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు చుక్కెదురు

న్యూఢిల్లీ,మార్చి15 (ప్రజా మంటలు): ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు కోర్టులో చుక్కెదురైంది. ఈడీ జారీ చేసిన సమన్లపై స్టే ఇచ్చేందుకు సెషన్స్ కోర్ట్ ఆఫ్ రూస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. హాజరు మినహాయిపు కోసం ట్రయల్ కోర్టులో దరఖాస్తు చేసుకోవాలని కేజ్రీవాల్ లాయర్లకు సెషన్స్ కోర్టు సూచించింది. లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు పలుమార్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. దాదాపుగా ఎనిమిది సార్లు సమన్లు ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు విచారణకు హాజరుకాలేదు. దీంతో ఆయన హాజరు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ పిటిషన్ వేశారు. విచారించిన సెషన్స్ కోర్టు అందుకు నిరాకరించింది. ఈడీ ఇప్పటి వరకు ఎనిమిది సార్లు కేజ్రీవాల్‌కు సమన్లు ఇచ్చింది. ఏ సమన్లకు కేజ్రీవాల్ స్పందించలేదు. వర్చువల్‌గా విచారణకు హాజరవుతానని ఇటీవల ఈడీకి కేజ్రీవాల్ తెలియజేశారు. దీనికి ఎలాంటి స్పందన రాలేదు. ఇదిలా ఉంటే సార్వత్రిక ఎన్నికల ముందు ఆప్‌ను వేధించడానికే ఈడీని అడ్డంపెట్టుకుని కేంద్ర ప్రభుత్వం వేధిస్తోందని ఆప్ నేతలు ఆరోపించిన విషయం తెలిసిందే. సీబీఐ ద్వారా కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసేందుకు కుట్ర జరుగుతోందని ఇటీవల ఆప్ మంత్రులు కూడా విమర్శించారు.



# ఈసారి కేరళలో రెండంకెల సీట్లు గెలుచుకుంటాం

## ఆశాభావం వ్యక్తం చేసిన ప్రధాని మోడీ

కేరళ,మార్చి15 (ప్రజా మంటలు): వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేరళలో ఎక్కువ స్థానాలు గెలుచుకుంటామని ప్రధాని మోడీ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రధాని మోడీ ఎన్డీఏ కూటమి పక్షాన కేరళలో ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మోడీ మాట్లాడారు. అవినీతి, అసమర్థ ప్రభుత్వాల వల్ల రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రధాని విమర్శించారు. ఈసారి కేరళలో కమలం వికసించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేరళలోని వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. అవినీతి, అసమర్థతతో కొట్టుమిట్టాడుతున్న ఆయా ప్రభుత్వాల హయాంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్యానించారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ప్రభుత్వాలు పోతేనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రధాని చెప్పుకొచ్చారు. గత ఎన్నికల్లో కేరళ ప్రజలు బీజేపీకి రెండంకెల ఓట్ల శాతమే మద్దతు తెలిపారని.. వచ్చే ఎన్నికల్లో మాత్రం రెండంకెల సీట్లు అందించాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్రమంగా క్షీణిస్తున్నాయని మోడీ విమర్శించారు. ప్రధాని మోడీ గత కొద్ది రోజులుగా దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలతో అన్ని ప్రాంతాలను కవర్ చేస్త్నురు. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం చుట్టారు. ఇంకొన్ని చోట్ల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఇప్పటికే రెండు విడతలుగా బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. తొలి విడతలో 195 మందితో కూడిన జాబితాను విడుదల చేసింది. రెండో జాబితాలో 72 మంది అభ్యర్థులను వెల్లడించింది. మూడో జాబితాను కూడా త్వరలోనే బీజేపీ విడుదల చేయనుంది. ఇందుకోసం బీజేపీ తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇదిలా ఉంటే ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు చెందిన ముఖ్య నేతలంతా బీజేపీ గూటికి చేరుతున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 370 సీట్లు గెలుచుకుంటుందని.. ఎన్డీఏ కూటమి అయితే 400 సీట్లకు పైగా స్థానాలు సొంతం చేసుకుంటుందని మోడీ ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# బీహార్ మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్‌కు అస్వస్థత

బీహార్,మార్చి15 (ప్రజా మంటలు):

బీహార్ మాజీ మంత్రి, రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ ఛాతీ నొప్పితో బాధపడుతూ శుక్రవారం ఆసుపత్రిలో చేరారు. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్ ప్రతాప్ పాట్నాలో రాజేంద్ర నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. గురువారం తేజ్ ప్రతాప్ బక్సర్ ప్రాంతంలో పబ్లిక్ లైబ్రరీని ప్రారంభించేందుకు వచ్చారు. గతంలో బీహార్‌లో జరిగిన మహాఘటబంధన్ ప్రభుత్వంలో తేజ్ ప్రతాప్ యాదవ్ పర్యావరణ మంత్రిగా ఉన్నారు. ఆయన మరో టర్మ్‌లో ఆరోగ్య శాఖ పోర్ట్‌ఫోలియోను కూడా నిర్వహించారు. ఆయనకు వైద్యులు చికిత్స చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆర్జేడీ నేతలు కోరుకుంటున్నారు.

# సుప్రీం కోర్టులో ఎమ్మెల్సీ కవిత ఛాలెంజ్ పిటిషన్

న్యూఢిల్లీ,మార్చి15 (ప్రజా మంటలు):



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక మలుపు తిరుగుతోంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దూకుడు పెంచారు. ఇందులు ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ ఎమ్మెల్సీ కవితను శుక్రవారం సాయంత్రం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారు. అనంతరం ఎయిర్టకు తరలించారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించనున్నారు. ఈడీ అధికారులు తనను అరెస్ట్ చేయడంపై సవాలు చేస్తూ ఆమె శనివారం సుప్రీం కోర్టులో ఛాలెంజ్ పిటిషన్‌ను దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేసి తీసుకెళ్లేముందు ఆమె బీఆర్ఎస్ శ్రేణులకు అభివాదం చేశారు. చట్టంపై తనకు నమ్మకం ఉందని, న్యాయస్థానంలో తాను గెలిచి వస్తానని ధీమా వ్యక్తం చేశారు. కవిత అరెస్ట్‌తో బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద ఎత్తున ఆమె ఇంటికి తరలివచ్చారు. బీజేపీపై ఆరోపనలు చేస్తూ నినాదాలు చేశారు. కవితను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ మండిపడ్డారు. ఇదిలా ఉండగా, ఢిల్లీకి వెళ్లే ముందు కవిత కొడుకు ధైర్యం చెప్పారు. అలాగే భర్త సైతం కవితను ధైర్యం చెప్పారు. ఈ కేసులో ఎన్ని అడ్డంకులు ఎదురైనా భయపడేది లేదని, కోర్టులో తనకు న్యాయం జరుగుతుందని ఆమె ధీమా వ్యక్తం చేస్తూ కారులో బయలుదేరి శంషాబాద్ ఎయిర్‌ఫోర్టకు బయలుదేరారు. కాగా, కవితకు నేడు ఢిల్లీలో వైద్య పరీక్షలు చేసిన అనంతరం కోర్టులో హాజరు పర్చనున్నారు. అయితే శంషాబాద్ ఎయిర్ట్ నుంచి బయలుదేరిన కవిత నేరుగా ఈడీ కార్యాలయానికి చేరుకోనున్నారు. రాత్రి ఈడీ కార్యాలయాంలో కవిత ఉండనున్నారు. శనివారం వైద్య పరీక్షల అనంతరం రౌస్‌అవెన్యూ కోర్టులో హాజరు పర్చనుంది ఈడీ.

# కవిత అరెస్ట్ సక్రమమే

## ప్రీవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్

## పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు

## స్పష్టం చేసిన ఇడి అధికారులు

హైదరాబాద్,మార్చి15 (ప్రజా మంటలు):



దిల్లీ మద్యం కేసులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశాక ఢిల్లీకి తరలించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఉదయం నుంచి సుదీర్ఘ సోదాల అనంతరం ఈడీ అధికారులు కవితను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కవిత అరెస్టుపై ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ ్గ÷ర్ అయ్యారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఈడీ అధికారులు ప్రీవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ - పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం. 5.20 గంటలకు అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ పేరుతో అరెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'ఎంఎల్‌సీ కవిత.. మనీల్యాండరింగ్ నిరోధక చట్టం -2002 కింద శిక్షార్హమైన నేరానికి పాల్పడ్డారని విశ్వసించేందుకు నా వద్ద కారణాలు ఉన్నాయని ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న జోగేందర్ అనే నేను తెలియజేస్తున్నాను. మనీల్యాండరింగ్ చట్టంలోని సెక్షన్ 19లోని సబ్ సెక్షన్(1) కింద నాకు ఉన్న అధికారాల మేరకు ఎంఎల్‌సీ కవితను అరెస్ట్ చేస్తున్నానని తెలియజేస్తున్నాను. సాయంత్రం 5 గంటలకు అరెస్ట్ చేశాం. అరెస్టుకు గల కారణాలను వివరిస్తూ 14 పేజీలతో కూడిన రిపోర్టును కవితకు అందజేశాం.' అని నోటీసులో పేర్కొన్నారు. అరెస్టుపై స్పందించిన కవిత, ఆమె కుటుంబ సభ్యులు ఈడీ అధికారులతో సంపూర్ణంగా సహకరిస్తామని తెలిపారు. ఈ అరెస్టును అక్రమ అరెస్టుగా అభివర్ణించిన గులాబీ నేతలు న్యాయపరంగా, శాంతియుతంగా, ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొంటామని అన్నారు. కవిత తరలింపునకు ఆటంకాలు లేకుండా రోప్ పార్టీ ఏర్పాట్లు చేశారు. అరెస్టుని అడ్డుకోవద్దని, పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా వ్యవహరించాలని కోరిన కేటీఆర్, హరీష్ రావు, ఇతర పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. కవిత అరెస్టుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. ఆమె ఇంటి వద్దకు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. అరెస్టుపై ఈడీ జేడీ భాను ప్రియ మీనాతో కేటీఆర్ కు వాగ్వాదం జరిగింది. దీంతో కేటీఆర్ కు ఈడీ జేడీ మీనా అరెస్ట్ వారెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను కాసేపట్లో దిల్లీకి తరలించనున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి విస్తారా లో రాత్రి 8:45 నిమిషాలకు కవితను దిల్లీకి తీసుకెళ్లనున్నారు.

# కవిత అరెస్ట్ - ఈడీ అధికారులతో కేటీఆర్ వాగ్వాదం

## ట్రాన్సిట్ వారెంట్ లేకుండా అరెస్ట్ సరికాదు

## ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను ప్రశ్నించిన కేటీఆర్

హైదరాబాద్,మార్చి15 (ప్రజా మంటలు):



ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఇంట్లోకి వెళ్లిన హరీష్ రావు, కేటీఆర్ అధికారులతో వాదనకు దిగారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారంటూ.. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. అరెస్టు చేయమంటూ సుప్రీంకోర్టుకు తెలిపి ఇప్పుడు ఎలా అరెస్టు చేస్తారంటూ నిలదీశారు. అధికారులు కోర్టుల ద్వారా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత అరెస్ట్ కావడంతో ఆమె ఇంటి దగ్గర హైటెన్షన్ వాతావరణం నెలకొంది. కవిత ఇంటి ముందు బీఆర్ఎస్ శ్రేణుల నిరసనకు దిగడంతో భారీగా పోలీసులు మోహరించారు. కవిత ఇంటికి కేటీఆర్, హరీష్‌రావు చేరుకున్నారు. రాత్రి 8.45 నిమిషాలకు కవితను ఢిల్లీకి తరలించనున్నారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కవిత నివాసం వద్ద నిరసనకు దిగిన ఆమె అనుచరులు బీజేపీ, మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ చేయబోమని సుప్రీంకోర్టుకు చెప్పిన ఈడీ ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు.చట్టానికి వ్యతిరేకంగా ఈడీ వ్యవహరిస్తోంది. రాజకీయంగా కేసీఆర్, భారాసను బలి చేయడానికి నరేంద్రమోదీ కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో మా పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారు. ఇదో విఫలప్రయత్నం. ఎట్టి పరిస్థితుల్లో మా పార్టీ నేతలు ఇలాంటి పిట్ట బెదిరింపులకు భయపడే ప్రసక్తి లేదు. దీనిపై ప్రజాక్షేత్రంలో రాజకీయంగానే ఎదుర్కొంటాం. చట్ట పరంగా న్యాయస్థానాల్లో పోరాడుతాం. ఎమ్మెల్సీ కవితకు భారాస పార్టీ, తెలంగాణ సమాజం అండగా ఉంటుందని మాజీ మంత్రి, భారాస నేత ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. కేసు కోర్టులో ఉండగా.. దాడులు ఎలా చేస్తారంటూ బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాది సోమ భరత్ కుమార్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో కవిత కేసు పెండింగ్‌లో ఉంది. కేసు పెండింగ్‌లో ఉండగా ఈడీ అధికారులు కవిత ఇంటికి ఎలా వస్తారు?. ఢిల్లీ నుంచి ఈడి అధికారులు ఇలా రావడం కరెక్ట్ కాదు. ఎలాంటి చర్యలు తీసుకోమని కోర్టులో ఈడీ చెప్పింది. ఈనెల 19న సుప్రీంకోర్టులో కవిత కేసు విచారణ ఉందని తెలిపారు.

# యడ్యూరప్పపై లైంగిక దాడి కేసు..

## దర్యాప్తును సీఐడీకి అప్పగింత



కర్ణాటక,మార్చి15 (ప్రజా మంటలు): కర్ణాటక మాజీ సీఎం బీఎస్ యడ్యూరప్పపై పోక్సో చట్టం కింద లైంగిక వేధింపుల కేసును డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీఐజీ) కర్ణాటక అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలోని సీఐడీకి అప్పగించారు. తన కూతురిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ బీఎస్ యడ్యూరప్పపై ఓ మహిళ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిబ్రవరి 2వ తేదీన బెంగళూరుకు సంబంధించిన ఈ వ్యవహారంపై పోలీసు ఎఫ్‌ఐఆర్ కూడా నమోదైంది. 17 ఏళ్ల బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా, బెంగళూరులోని సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో బీఎస్ యడియూరప్పపై పోక్సో, 354 (%ూ%) కింద కేసు నమోదైంది. అయితే కర్ణాటక డీఐజీ ఈ కేసును ఏడీజీపీ ఆధ్వర్యంలోని సీఐడీకి అప్పగించారు.ఫిర్యాదు ప్రకారం, ఆరోపించిన లైంగిక వేధింపు ఫిబ్రవరి 2న జరిగింది, ఒక మోసం కేసులో సహాయం కోరుతూ తల్లి, కుమార్తె యడ్యూరప్ప వద్దకు వెళ్లినప్పుడు. ఆపై ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిసింది. బాధితురాలు గది నుంచి బయటకు రాగానే తన తల్లికి జరిగిన వేధింపుల గురించి చెప్పింది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. అయితే, ఈ విషయం వెలుగులోకి రావడంతో, యడ్యూరప్ప కార్యాలయం కొన్ని పత్రాలను విడుదల చేసింది. ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన మహిళ ఇప్పటి వరకు వేర్వేరు వ్యక్తులపై 53 కేసులు పెట్టినట్లు తెలిసింది. అదే సమయంలో, 'నాపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవమని, అయితే దీని వెనుక ఏదైనా రాజకీయ ఉద్దేశ్యం ఉందని నేను ఇప్పుడే చెప్పలేను' అని యడియూరప్ప అన్నారు. ఈ విషయంపై యడ్యూరప్ప మాట్లాడుతూ.. నెల రోజుల క్రితం మా ఇంటికి ఒక తల్లీ, కూతురు వచ్చారని చెప్పారు. వారిని లోపలికి వెళ్లనివ్వలేదు. ఒకరోజు ఆమె కన్నీళ్లతో చూసి లోపలికి పిలిచి అడిగాను. తనకు చాలా అన్యాయం జరిగిందని చెప్పిందని అన్నారు. ఆ బాలిక తల్లి ఆరోగ్యం సరిగా లేదని తాను గ్రహించినట్లు, వారు నిజాలను వక్రీకరించారని యడ్యూరప్ప తెలిపారు. ఈ విషయంపై న్యాయపరంగా పోరాడుతామన్నారు.

## దట్నూర్ పాఠశాలకు 'డ్రింకింగ్ వాటర్ ప్యూరిఫైడ్ మిషన్' వితరణ



గొల్లపెల్లి మార్చ్ 15 (ప్రజామంటలు):
ఎంపీ యుపిఎస్ దట్నూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ విద్యార్థుల కొరకు స్వచ్ఛమైన త్రాగునీరు మౌలిక వసతులు కల్పించడానికి దాత జక్కుల వినోద్ కుమార్ ను సంప్రదించి మోటివేషన్ చేసి త్రాగునీరు ఇబ్బందులను గూర్చి అవగాహన చేశారు. వెంటనే ప్రతిస్పందించిన దాత జక్కుల వినోద్ కుమార్ మాజీ 1వ వార్డ్ సభ్యులు 26 వేల రూపాయల విలువగల "ఆక్వా ఫ్రెష్ ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ మిషన్ " (స్వచ్ఛమైన త్రాగునీరు శుద్ధి జల యంత్రం) ను ఉచితంగా వితరణ చేసి





గొప్ప మానవత్వాన్ని చాటారు. ఈరోజు మా పాఠశాలలో ఈ బృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ.... విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి స్వచ్ఛమైన త్రాగు నీరు అవసరమని తెలిపారు, నీరు ఎక్కువ త్రాగడం వలన ఆరోగ్యంగా ఉంటారు అని విద్యార్థులకు సూచనలు సూచించారు,అనంతరం విద్యార్థుల కొరకు చేతుల పరిశుభ్రత కొరకు హ్యాండ్ వాషింగ్ సామాగ్రి అయిన హ్యాండ్ వాషింగ్ స్ప్రే బాటిల్ డెటాల్ సబ్బులను పంపిణీ చేశారు అనంతరం దాతను జక్కుల వినోద్ కుమార్ ను అభినందనలతో పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల పావని నగేష్ గౌడ్, పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మెన్ బిసగొని గంగజల, చిలువ్వ కోడూర్ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ బాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు జెట్టి లక్ష్మీ నరసయ్య, ప్రతాప నాగరాజు, చింతం మాధవి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### లోక్ సభ ఎన్నికలవేళ

# బి.ఆర్.ఎస్. పార్టీలో కావ్య "కలవరం"



**కనీస ప్రాథమిక సభ్యత్వం లేని కావ్యకు లోక్ సభ టికెట్టా?**

**సొంత పార్టీలోనే వ్యతిరేకత - పార్టీని వీడెందుకు సిద్ధమైన క్యాడర్**

(కాశిరెడ్డి ఆదిరెడ్డి, ప్రజామంటలు ప్రతినిధి)
అత్యంత చారిత్రక ప్రాముఖ్యత కలిగిన వరంగల్ పార్లమెంట్ స్థానానికి బిఆర్ఎస్ చీఫ్ మాజీ సీఎం కేసిఆర్ అనూహ్యంగా కడియం కావ్యను ప్రకటించడాన్ని పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారు. సొంత పార్టీ నాయకులే జీర్ణించుకోలేకపోతున్నారు. కనీస ప్రాథమిక సభ్యత్వం లేని కడియం కావ్యను వరంగల్ పార్లమెంట్ స్థానానికి అభ్యర్థిగా ఏలా ప్రకటిస్తారని సొంత పార్టీ నాయకులే ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఆరూరి అంశం ఊరూరా తెలిసింది. ఉద్యమ "కారు"లకు టికెట్ ఇవ్వండని, తనకు వద్దని సున్నితంగా తిరస్కరించిన మేధా మతలబు ఏమిటో? ఇప్పటికే వరంగల్ నాయకులు ఒక్కొక్కరు "హస్తం" అందుకుంటున్న వేళ "కావ్య" కలవరం మొదలైంది. పార్టీలో మొన్నటి వరకు పదవులు అనుభవించిన ప్రతిభావంతులు పక్కదారి పట్టడాన్ని పార్టీ శ్రేణులు జీర్ణించు కోలేకపోతున్నాయి. ఏది ఏమైనా కొద్ది రోజులు వేచి చూడాల్సిందే!



గన్నేరువరం మండల కేంద్రంలో బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో ఎంపీ బండి సంజయ్ మానేరు వాగుపై బ్రిడ్జి నిర్మిస్తానని గత ఎన్నికల్లో హామీ ఇచ్చి, దాన్ని నెరవేర్చకుండా గన్నేరువరం పర్యటనకు వస్తున్న సందర్భంగా బ్రిడ్జి జేఏసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టగా అరెస్టు చేసిన పోలీసులు. బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపత్, ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు పుల్లెల జగన్, ప్రధాన కార్యదర్శి పుల్లెల రాము, ప్రధాన కార్యదర్శి భామండ్ల రవీందర్, కమిటీ సభ్యులు కయ్యం సంపత్ తదితరుల అరెస్టు



# ఎన్.సీ.సీ. స్టూడెంట్ ను అభినందించిన ఎమ్మెల్యే తలసాని

సికింద్రాబాద్, మార్చ్ 15 (ప్రజామంటలు ):
ఎన్.సీ.సీ తరపున ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్ లో ఎన్.సీ.సీ తరపున పాల్గొన్న ఎన్.సీ.సీ స్టూడెంట్ పీయూష్ పవార్ ను మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ అభినందించారు. బన్సీలాల్ పేట డివిజన్ న్యూ బోయిగూడ కు చెందిన యోగేష్, మమత పవార్ ల కుమారుడైన పీయూష్ పవార్ పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీ లో డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఎన్.సీ.సీ తరపున కాలేజీ నుంచి ఇద్దరు విద్యార్థులు ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీలో అధికారుల నుంచి అందుకున్న ప్రశంసా పత్రాలను , ఫొటోలను పీయూష్ శుక్రవారం ఎమ్మెల్యే తలసానికి చూపించారు. పట్టుదల, క్రమ శిక్షణ, దేశానికి సేవ చేయాలనే సంకల్పంతో ఎన్.సీ.సీ లో ప్రతిభ కనబ రిచిన పీయూష్ ను ఆయన అభినందించారు. భారత ఆర్మీలో చేరాలన్న పీయూష్ ఆకాంక్ష తప్పక నెరవేరాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ ఎల్.వెంకటేశన్ రాజు, నాయకులు లంక రాజు, శివకుమార్, గజ్జెల శ్రీనివాస్, మల్లేశ్ యాదవ్ లు ఉన్నారు.

## స్టడీ మెటీరియల్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల మార్చ్ 15 (ప్రజామంటలు):
కరీంనగర్ ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు రూ.1500 చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ అందించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్,జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలోని బీసీ అభ్యర్థులకు టీచర్స్ (ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్) రిక్రూట్మెంట్ 2024 (పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన నోటిఫికేషన్) కోసం దరఖాస్తు చేసుకున్న 10,000 మంది బీసీ (%బా,దీ,ఐ%) అభ్యర్థులకు రూ.1500 చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ ఖర్చును అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన బీసీ అభ్యర్థులు ఆన్ లైన్ లో **WWW.tsbcstudycircle.cgg.gov.in** వెబ్ సైట్ ద్వారా నేటి నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. స్కూల్ అసిస్టెంట్ కు సంబంధించి గ్రాడ్యుయేషన్, బీఎడ్, టెట్, ఎస్జీటీలకు సంబంధించి ఇంటర్మీడియట్, డైట్, టెట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. మరిన్నీ వివరాలకు 040-24071178, 040-27077929 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## కాంగ్రెస్‌కు మరో షాక్.. పార్టీకి ఎంపీ అబ్దుల్ ఖలీక్ గుడ్‌బై



అస్సాం,మార్చి15 (ప్రజామంటలు):
సార్వత్రిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రులు, సీనియర్ నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వరుసగా పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే పలువురు హస్తం పార్టీని వీడారు. తాజాగా మరో ఎంపీ కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పారు. అస్సాం కాంగ్రెస్ ఎంపీ అబ్దుల్ ఖలీక్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన రాజీనామా లేఖను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పంపించారు. రిజైన్ చేసిన విషయాన్ని ట్విట్టర్‌లో ఆయన తెలియజేశారు. కాంగ్రెస్‌తో ఉన్న 25 ఏళ్ల బంధాన్ని తెంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. రాజీనామా లేఖను కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు పంపినట్లు వెల్లడించారు. అస్సాంలోని బార్‌పేట నియోజకవర్గం నుంచి ఈసారి ఖలేక్‌కు టికెట్ లభించకపోవడంతో ఆయన రాజీనామా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏం బాగోలేదని.. దీనికి రాష్ట్ర కాంగ్రెస్సే కారణమని ఆయన ఆరోపించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు కోల్పోయిందని విమర్శించారు. ఇదిలా ఉంటే శనివారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించనుంది. ఇదిలా ఉంటే రెండు విడతలుగా కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. మొదటి విడతలో 39 మంది, సెకండ్ విడతలో 43 మంది అభ్యర్థులను కాంగ్రెస్ వెల్లడించింది. త్వరలో మూడో జాబితాను విడుదల చేయనుంది. ఇందుకోసం కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది.

# ప్రొ. కోదండరాం ను కలిసిన విఆర్ఎ ల వారసులు

# సేవలు అందించిన మాకు ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి




హైదరాబాద్ మార్చ్ 15 (ప్రజామంటలు):
తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన విఆర్ఎ ల వారసులు టి.జె.ఎస్. జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి అధ్వర్యంలో శుక్రవారం ప్రొ.కోదండరాం ను హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో కలిశారు. గత కొన్ని ఏండ్లుగా తాతలకు బదులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి సేవలు అందించిన మాకు ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఆయా ప్రాంతాల తహశీల్దార్ ల, ఇతర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉన్నత విద్యలు చదివిన మేమంతా వారసత్వ ఉద్యోగం గా భావించి అన్ని రకాల సేవలు అందించామని వివరించారు. ఇతర శాఖల్లో విఆర్ఎ ల సర్దుబాటు, ఉద్యోగంలో మార్పులు చేయడం పట్ల వయస్సు మీరి లబ్ధి చేకూరడం లేదన్నారు. వారసుల్లో కొడుకులు - బిడ్డలు కూడా ఉద్యోగం చేయలేని వారి స్థానంలో మనుమలు - మనుమ రాండ్లు గత కొన్ని ఏండ్లుగా ఉద్యోగ బాధ్యతల్లో సేవలు అందించడం జరుగుతుందన్నారు. వీరందరినీ గుర్తించి ఉద్యోగం అందజేసి చట్ట బద్ధంగా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ప్రొఫెసర్ కోదండరామ్ కమిటి దృష్టికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి ప్రవీణ్, పవన్ కుమార్, జుమ్మిడి ఓదెల్ జయదేవ్, అమిరిశెట్టి అజయ్, మేసు మధూకర్, సయ్యద్ పాషా, అనిల్ కుమార్, తిరుపతి, సాయి, జగదీష్, అనిల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతిని కలిసిన సందేశ్‌ఖాలీ బాధితులు

న్యూఢిల్లీ,మార్చి15 (ప్రజామంటలు): సందేశ్‌ఖాలీ బాధితులు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. శుక్రవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో బాధితులు కలిసి తమ ఆవేదనను రాష్ట్రపతికి వివరించారు. ఈ సందర్భంగా తమకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. సందేశ్‌ఖాలీలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సమాజాన్ని కాపాడేందుకు రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని బాధితులు కోరారు. ఎస్సీ, ఎస్టీ సపోర్ట్ అండ్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పార్థ బిస్వాస్‌తో కలిసి సందేశ్‌ఖాలీ బాధితులైన మహిళలు రాష్ట్రపతిని కలిశారు. బాధితులు ముర్ముకు మెమోరాండం సమర్పించినట్లు పార్థ బిస్వాస్ తెలిపారు. రాష్ట్రపతి చాలా సానుభూతితో బాధితుల ఆవేదనను తెలుసుకున్నారని పార్థ బిస్వాస్ పేర్కొన్నారు. విషయం తెలుసుకుని ముర్ము చాలా బాధపడ్డారని తెలిపారు. రాష్ట్రపతిని కలిసేందుకు ఐదుగురు మహిళలు, ఆరుగురు పురుషులు ఢిల్లీకి వచ్చారని చెప్పుకొచ్చారు. పశ్చిమబెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో ఉన్న బీద కుటుంబాలను రక్షించడానికి తక్షణమే జోక్యం చేసుకోవాలని బాధితులు లేఖలో పేర్కొన్నారు. తీవ్ర అన్యాయానికి గురవుతున్నట్లు రాష్ట్రపతికి అందజేసిన మెమోరాండంలో పేర్కొన్నారు. గత కొంతకాలంగా సందేశ్‌ఖాలీ ప్రాంతం ఆందోళనలతో అట్టుడికింది. తృణమూల్ కాంగ్రెస్ నేత షాజహాన్, అతని అనుచరులు భూకబ్జా, లైంగిక వేధింపులకు గురి చేశారంటూ మహిళలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. వీరికి మద్దతుగా బీజేపీ నేతలు కూడా నిరసనలు చేపట్టారు. షాజహాన్‌ను ముఖ్యమంత్రి మమతా బెనర్జీనే కాపాడుతున్నారంటూ పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఇక హైకోర్టు జోక్యంతో నిందితుడు షాజహాన్‌ను సీబీఐకి పోలీసులు అప్పగించారు. ఇదిలా ఉంటే ప్రధాని మోడీ ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా మోడీని బాధిత మహిళలు కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకుని ఆవేదన చెందారు. దీంతో వారి బాధలు విని కలత చెందారు. తాజాగా ఢిల్లీలో రాష్ట్రపతిని కలిసి మొర్ర పెట్టుకున్నారు. న్యాయం చేస్తానని ద్రౌపది ముర్ము హామీ ఇచ్చారు.



# సమస్యలను గుర్తించి ముందుకు సాగాలి !



తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనేకంటే..రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అంటే బాగుంటుంది. యువకుడైన రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో కలసి చేస్తున్న పాలనాతీరు పట్ల ప్రజల్లో ఓ నమ్మకం..భరోసా పెరిగింది. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ఏవగింపు కలిగిలా...వారిని మరింత అసహ్యించుకునేలా చేస్తున్నాయి. చేసిన అప్పుల గురించి, అక్రమాల గురించి కాకుండా ఎదురు దాడితో చేస్తున్న విమర్శలు సామాన్యుల్లో బిఆర్ఎస్ వారిపట్ల మరింత అసహ్యం కలుగుతోంది. మేడిగడ్డపై కెసిఆర్ చేస్తున్న విమర్శలు చూస్తుంటే ఆయనలోని అసహనం బయటపడింది. మేడిగడ్డ కుంగిపోతే... బాధ్యతారహితంగా మాట్లాడారు. ఇంతకన్నా దారుణం ఉండదు. పదేళ్లు సిఎంగా చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం శోచనీయం. అసెంబ్లీకి రాకుండా టివిల్లో చర్చ చేస్తానని చెప్పడం ఆయన అసహనానికి పరాకాష్టగా చూడాలి. హరీష్‌రావు, కెటిఆర్, కవితలు కూడా చేస్తున్న విమర్శలు ప్రజల్లో ఇప్పుడు బాగా చర్చగా మారాయి. రచ్చబండ చర్చల్లో రేవంత్ తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న హామీలపై బాగా చర్చ సాగుతోంది. ప్రధానంగా మహిళలకు ఉచిత బస్సు అన్నది గ్రామీణ ప్రాంతాల మహిళలకు వరంగా మారింది. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే సిలిండర్ కూడా మహిళలకు ఆర్థికంగా తోడ్పడే కార్యక్రమంగా చెప్పుకోవాలి. అందుకే బిఆర్ఎస్ నేతల తీరుపై తీవ్ర వ్యతిరేకత మొదలయ్యింది. గతంలో ఉన్న సానుభూతి కూడా పోగొట్టుకుంటున్నారు. మేమే తెలంగాణ తెచ్చామని ఇప్పటికీ చెప్పు కోవడం సిగ్గుచేటు. ప్రజలంతా కలిసి పోరాడితేనే తెలంగాణ వచ్చింది. కేవలం కెసిఆర్ పోరాడితే రాలేదని గుర్తించలేకపోతున్నారు. అధికారం పోవడంతో ఉండలేకపోతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తి చేసుకుంది. డిసెంబర్ 7 సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక ఆయనతో పాటు, మంత్రులు కూడా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు. అదేపనిగా బిఆర్ఎస్‌ను వారు విమర్శలు చేయడం లేదు. కేవలం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు విమర్శలపై మాత్రమే ఖండిస్తున్నారు. అప్పులు ఎలా జరిగాయో ప్రజలకు వివరిస్తున్నారు. ఇక వందరోజుల పాలన అంతా సజావుగా సాగుతోంది. అయితే ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి , ఆయన టీమ్ కేవలం వారు హామీ ఇచ్చిన పనులను మాత్రమే చేసి చూపారు. కానీ హామీ ఇవ్వని పనులు గ్రామాల్లో కోకొల్లలు. మంత్రులు ఎవరికి వారు వారి శాఖల్లో ఉన్న సమస్యలపై స్పందించాల్సి ఉంది. ప్రధానంగా పంచాయితీల్లో అంటే..గ్రామాల్లో ఇంటి వారసత్వం కొడుకులు లేదా కూతుళ్లకు బదిలీ అయ్యేది. తండ్రి చనిపోగానే ఓ తెల్ల కాగితం రాస్తే..బదిలీ చేశారు. ఈ పద్దతిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తేసింది. గ్రామాల్లో ఇళ్లను కూడా తండ్రి మరణానంతరం బదిలీ చేసుకునేలా ఉన్న వెసలుబాటును పునరుద్దరించాలి. గ్రామ పంచాయతీ స్థాయిలో అటెండర్ దగ్గర నుంచి ఇవో వరకు లంచాలు మేయనిదే పనులు చేయడం లేదు. దీనిని సీరియస్‌గా తీసుకుని కఠిన ఆదేశాలు ఇవ్వాలి. గ్రామస్థాయిలోనే ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రోత్సహించాలి. అవసరమైతే చట్టం చేయాలి. ప్లాస్టిక్, చెత్తా చెదారం ఎక్కడపడితే అక్కడ మోరీల్లో, రోడ్లపై వేశాక..పారిశుద్ద సిబ్బందితో ఎత్తివేయించడం కన్నా...వారు చెత్తా చెదారంతో పాటు ప్రధానంగా ప్లాస్టిక్ వ్యర్థాలు బయట వేయకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దీనిని తక్షణ కర్తవ్యంగా స్వీకరించాలి. ఇకపోతే గతంలో వైఎస్ అధికారంలో ఉన్నా తరవాత కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య, పదేళ్ల కెసిఆర్ పాలనలో దేవాదాయ భూములు అన్యాకాంతం అయ్యాయి. కౌలుకు తీసుకున్న దేవాలయ భూములకు కౌలు చెల్లించడం లేదు. కొన్నిచోట్ల కౌలుదారులు ఎమ్మార్వోలను మేనేజ్ చేసి తమ పేరున పట్టాలుగా రాయించుకున్నారు. ధరణిలో ఎక్కించుకున్నారు. ఇలాంటి భూములను స్వాధీనం చేసుకుంటే ధూపదీప నైవేద్యాలకు డబ్బులు విదల్చాల్సిన అవసరం రాదు. ఇకపోతే కోతుల భయంతో ప్రజలు గ్రామాల్లో పంటలు వేయాలంటే భయపడుతున్నారు. ఇళ్లల్లో పాదులు కూడా పెట్టుకోవడం లేదు. ఇంటిముందున్న చెట్లను నరికేస్తున్నారు. ఇళ్లకు గేట్లు వేసుకుని కూర్చిఉంటున్నారు. ఇది ఓ ప్రధాన సమస్యగా మారింది. కుక్కల బెడదీ తీవ్రంగా ఉంది. దీంతో పర్యావరణం దెబ్బతింటోంది. కోతుల బెడదను తొలగించేందుకు లేదా తరలించేందుకు మార్గాలను అటవీశాఖ ఆలోచన చేయాలి. ఇది యువతకు ఉపాధిగా కూడా మార్చవచ్చు. దీనిపై మంత్రి కొండా సురేఖ ఆలోచన చేయాలి. గ్రామాల్లో చెరువుల పూడికతీతలు ఎక్కడా జరగలేదు. మిషన్ కాకతీయ పేరుతో నిధులు మింగారు. అలాంటి చెరువులను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో పునరుద్దరించాలి. చెరువుల ఆక్రమణలను తొలగించాలి. గ్రామాల్లో పారిశుద్ద్యం కూడా ముఖ్యంగా గమనించాలి. గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేయాలి. నగరం నుంచి వెలపలకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటు , సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేయాలి. ఇవన్నీ కొన్ని సమస్యలు మాత్రమే. ఎందుకంటే సమస్యలను గుర్తించి పరిష్కరిస్తే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుంది. తొలి రోజే ప్రగతి భవన్ వద్ద ఉన్న గేట్లను తొలగించి,. అక్కడ ప్రజల వినతులు స్వీకరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసం కలిగింది. ప్రజలు ఎక్కువగా తమ వ్యక్తిగత సమస్యలే ప్రస్తావిస్తారు. గ్రామాల వారీగా సమస్యలను గుర్తించే పనిని పార్టీపరంగా చేయాలి. జిల్లాల్లో సమస్యలు పరిష్కారం కాని వాళ్లు ఇక్కడకు వచ్చి వినతులు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణంగా ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలు అమలవుతున్నాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలుపైనే రేవంత్ సర్కారు దృష్టి పెట్టింది. అలాగే గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించి, పరిష్కరిస్తే మంచిది. ముందుగా మంచినీటి సమస్యలతో పాటు, సాగునీటి సమస్యలు కూడా పరిష్కరించాలి. అవినీతికి ఆస్కారం లేని పాలనపై దృష్టి సారించాలి. ప్రజల్లో అప్పుడే మరింత విశ్వాసం కలుగుతుంది.

# అజరామరాలు.. ఉషశ్రీ పురాణ వ్యాఖ్యానాలు

**మార్చి 16.. ఉషశ్రీ జయంతి**

**రామ కిష్టయ్య సంగన భట్ల..**

**9440595494**



తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు ఉషశ్రీ. తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా, తమ రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగుసీమలో ఉషశ్రీ అందరికీ సుపరిచితులు. అప్పట్లో ఆయన గొంతుని, మాట సరళిని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరంటే అది అతిశయోక్తి కానేకాదు. ధర్మ సందేహాలు అనే పదబంధం వినబడితే ఉషశ్రీ గుర్తుకు రాక మానరు. ఆకాశవాణి ద్వారా ఆ కార్యక్రమాన్ని అంతగా ప్రాచుర్యం గావించారు ఉషశ్రీ.

పురాణ ప్రవచనంలోనే కాక ప్రత్యక్ష వ్యాఖ్యానాల లోనూ తెలుగు శ్రోతలపై చెరగని ముద్ర వేసిన 'గళగంధర్వుడు' ఉషశ్రీ. తెలుగు దేశంలో రేడియో స్వర్ణయుగ వైభవాన్ని శిఖరస్థాయికి చేర్చిన దిగ్గంతులలో అగ్ర తాంబూలం ఆయనదే అనడం అతిశయోక్తికాదు.

ఉషశ్రీ (మార్చి 16, 1928 – సెప్టెంబరు 7, 1990) అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారంలో 1928 (ప్రభవ తెలుగు సంవత్సరం) సంవత్సరం మార్చి 16 (ఫాల్గుణ బహుళ త్రయోదశి) న జన్మించారు. తండ్రి ఆయుర్వేద వైద్యులు పురాణపండ రామూర్తి, తల్లి కాశీ అన్నపూర్ణ. వారికి నలుగురు సంతానం. డాక్టర్ గాయత్రి, పద్మావతి, వైజయంతి, కళ్యాణి.

జాతీయోద్యమ సమయంలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధిగా పని చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక వేదికల ద్వారా రామాయణం, మహాభారతం మహాభాగవతం ప్రవచనం చేశారు.

ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు భారత, రామాయణ, భాగవతాలను ప్రతి వారం సీరియల్‌గా చెపుతూ, అశేష తెలుగు శ్రోతలను ఉర్రూత లూగించారు. పురాణాలను పుక్కిట పట్టిన సాహితీ ద్రష్ట.

రామాయణ భారతాలు పనికిమాలిన గ్రంథాలు అని నిరసించే హేతు వాదులనూ, అవి పరమ పవిత్రమయిన మత గ్రంథాలు అని గుడ్డిగా ఆరాధించే చాందసులను ఇద్దరినీ సమానంగా నిందించి, ఈ రామాయణ భారతాలు మానవజాతి సర్వకాలాల లోనూ సుఖశాంతులతో మనుగడ సాధించడానికి అవసరమయిన విశేషాలను అందించే గ్రంథాలు మాత్రమే అనీ, అందుచేతనే ఇవి ఇన్నివేల సంవత్సరాలు జీవించ గలిగాయనీ ఉషశ్రీ స్పష్టం చేశారు.

రేడియోలో ఉషశ్రీగా పేరొందక ముందు కవిత్వం, గేయాలు, యక్షగానాలు, ఎన్నో కథలు, నవలికలు రాసారు. ఎమెస్కో వారు కూడా ఎన్నో ప్రచురించారు. రేడియోలో వార్తలు కూడా చెప్పేవారు. రేడియో నాటకాలు రాసేవారు. రేడియో నాటకాల్లో పాల్గొనేవారు.

1973 లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. అప్పట్లో, దూరదర్శన్ లేదు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. ఆయన ఉచ్చారణ ఎంత గంభీరమో, రచనా శైలి కూడా అంతటి నారికేళపాకంగా ఉండేది.
శ్రోతలు రేడియోల ముందు నుండి కదలక ఉండేవారు. భగవద్గీతను, సుందరాకాండను పండిత పామరులను అలరించేలా, అందరికీ అర్థమయ్యేలా చేశారాయన. ధర్మసందేహాల కార్యక్రమం రేడియోలో వస్తూంటే పండిత పామరులనే భేధాల్లేకుండా రేడియోకి అతుక్కుని పోయేవారు. అయన కార్యక్రమం ప్రారంభం అయినంటే, రిక్షా కార్మికులు మొదలుకొని, రోడ్లపై నడిపేవారు కూడా ఆగి, రేడియో ఉన్న షాపు వద్ద విని వెళ్ళేవారు. రోడ్లపై జనసంచారం ఉండేది కాదు. నేటి క్రికెట్ మాచ్ కి మించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమం అది. మొదట శనివారం నాడు పది నిమిషాల కార్యక్రమంగా మొదలై తరువాత శ్రోతల కోరికపై అరగంట, ఆ తర్వాత ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మార్చక తప్పలేదు.

ఉషశ్రీ వాణి, ప్రత్యేకమైన బాణీ శ్రోతల్ని యెంతగా ఉర్రూత లూగించేవంటే వ్యాసపీఠం ప్రసారాల్ని నిలిపి వేసినప్పుడు రెడియో స్టషన్ యెదుట ధర్నాలు కూడా జరిగేవి. ఉషశ్రీ



స్వరానికి వున్న పాపులారిటీకి అది మచ్చు తునక. దీన్ని బట్టి ఆయన కార్యక్రమాలు శ్రోతలను ఎంతగా ప్రభావితం చేశాయో స్పష్టం అవుతున్నది.

1979 లో పి.వి.ఆర్.కె ప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉన్నపుడు ఉషశ్రీ చేత భాగవతం రాయించి పాతికవేల ప్రతులు ముద్రింప జేసి అతి తక్కువ ధరలో భక్తులకు అందించారు. అయితే ఆయన రెండున్నర రూపాయలకు విక్రయించే చర్యలు గైకొనగా, తర్వాత వచ్చిన అధికారులు తొమ్మిది రూపాయలకు పెంచారు. భారతం, రామాయణాలు కూడా పదివేల ప్రతులు ముద్రించి కృష్ణా పుష్కరాల సమయంలో విడుదల చేశారు.

దైవభక్తి, దేవుడిమీద అచంచల విశ్వాసం, జాలి, దయ, కరుణ, సున్నితత్వం, సేవా దృక్పథం, ఆపదలో ఉన్నవారికి సాయం చేయడం ఆయన స్వభావం. ఆయన తనకు మాత్రమే తెల్సి ఇంకెవ్వరికీ చెప్పకుండా చేసిన సాయాలు, దానాలెన్నో. మానవ విలువలు, సంబంధాలకు ఎంతో విలువ నిచ్చేవారు. 1986-90ల మధ్య ఆంధ్రజ్యోతి, స్వాతి వారపత్రికలలో ఉషశ్రీ పాఠకుల ధర్మసందేహాలకు సమాధానాలు కార్యక్రమం నిర్వహించారు.

వీరకాకాని అంతిమ యాత్ర, భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభించిన రాజమండ్రి – కొవ్వూరు మధ్య గోదావరి నదిపై నిర్మించిన రోడ్ – కమ్ రైలు వంతెన ప్రారంభోత్సవం, భద్రాద్రి రామయ్య కల్యాణం, కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలి ప్రత్యక్ష వ్యాఖ్యానం లాల్ బహదూర్ శాస్త్రి హైదరాబాద్ పర్యటన సందర్భంగా చేసిన ప్రత్యక్ష వ్యాఖ్యానం, తదితరాలు ఆయన వాగ్ధాటి, సమయస్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమయోచిత సందర్భానుసార పద ప్రయోగ ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. రాజాజీ ప్రసంగాలను అనువదించారు.

## రాజకీయాలను నేరపూరితం చేయడాన్ని అనుమతించం

### ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

బలరాంపూర్, మార్చి 15 (ప్రజామంటలు): దేశంలో రాజకీయాలను నేరపూరితం చేయకూడదనే సంకల్పంతో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అందుకు భరోసా ఇస్తుందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శుక్రవారం అన్నారు. యువత భవిష్యత్తుతో ఆడుకునే వారు అందుకు భారీ మూల్యం చెల్లించుకున్నారని ఆయన తెలిపారు. కోయిల్రాలో ఉన్న మా పటేశ్వరి దేవి స్టేట్ యూనివర్శిటీ భూమి పూజ కార్యక్రమం అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం యోగి మాట్లాడారు. ఈ సందర్భంగా బలరాంపూర్‌లో రూ.1,488.89 కోట్లతో 466, శ్రావస్తిలో రూ.2,60.37 కోట్లతో చేపట్టిన 31 అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. దేవీపటాన్ డివిజన్‌లో మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీలు, ఎయిర్‌పోర్టులు వస్తాయని ఎవరూ ఊహించి ఉండరని, ఈరోజు ఇక్కడ 350 పడకలతో ఆస్పత్రిని ప్రారంభించామని, వచ్చే నాటికి బల్‌రాంపూర్ జిల్లాకు కూడా మెడికల్ కాలేజీని అందించబోతున్నామని చెప్పారు. శ్రావస్తికి విమానాశ్రయం వచ్చింది. బలరాంపూర్‌లో విశ్వవిద్యాలయం ఉండాలనే కల కూడా సాకారం అవుతోందన్నారు. ఈ కమిషనరేట్‌లోని నాలుగు జిల్లాల్లో మూడు మెడికల్ కాలేజీలు ఉన్నాయని, వాటిలో రెండు ఇప్పటికే నిర్మించామని, మూడోది నేడు ప్రారంభోత్సవం జరుపుతున్నదని, అంతేకాకుండా నాలుగు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సరయూనగర్ జాతీయ ప్రాజెక్టును కూడా ప్రధాని మోడీ ప్రారంభించారన్నారు. ప్రధాన మంత్రి మార్గదర్శకత్వంలో అభివద్ధి ఉన్న జిల్లాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రసంగించారు. బలరాంపూర్, శ్రావస్తిలు మా పటేశ్వరిచే ఆశీర్వదించబడుతున్నాయన్నారు. భారతదేశం, నేపాల్ నుంచి భక్తులు ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో ఈ ప్రదేశాన్ని సందర్శిస్తారు. 1949లో రామజన్మభూమి ఉద్యమం ఈ బల్‌రామ్‌పూర్ నుంచి ప్రారంభమైందని, ఈ రోజు ప్రపంచం మొత్తం అయోధ్యలోని పుణ్యభూమిలో శ్రీరాముడు ప్రత్యక్షమైన మహిమాన్వితమైన క్షణాన్ని చూసిందని, ఇక్కడ చేసిన ప్రతి తీర్మానం ఎప్పుడూ నెరవేరుతుందని సీఎం అన్నారు. ఎప్పటి నుంచో బల్‌రాంపూర్ ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ.. నానా జీ దేశ్‌ముఖ్ ఆధ్యాత్మిక యాత్రకు ఈ భూమి సాక్ష్యాలుగా ఉందని, అటల్‌జీ కూడా ఇక్కడి నుంచే తన రాజకీయ యాత్రను ప్రారంభించారని ఆయన సూచించారు. గతంలో దేవీ పటాన్ డివిజన్‌లో రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయని, గోండా నుంచి దేవీ పటాన్ ఆలయానికి చేరుకోవడానికి 4 గంటల సమయం పట్టేదని, ఇప్పుడు ఈ దూరాన్ని కేవలం 45 నిమిషాల్లోనే అధిగమించవచ్చని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్దేశాలు స్పష్టంగా ఉంటేనే అభివృద్ధి ఊపందుకుంటుందని, ప్రభుత్వం అందించే సౌకర్యాలు వివక్ష లేకుండా పేదలకు అందుతాయని పేర్కొన్నారు. 2017లో వచ్చిన వరదలను గుర్తు చేస్తూ.. ఆ సమయంలో శ్రావస్తి, బల్‌రాంపూర్ జిల్లాలు రెండూ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయని, వరద సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని కనుగొందని ముఖ్యమంత్రి సూచించారు. నదిలో పూడిక తీయడం జరిగిందని, ఫలితంగా 2017 నుంచి ఇక్కడి జిల్లా కేంద్రానికి వరద నీరు చేరలేదన్నారు. ప్రజల కోసం హెూలీ కానుకలతో వచ్చానని, ఇది రాబోయే తరాలకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇక్కడి యూనివర్శిటీలో సంప్రదాయ కోర్సులతో పాటు ఉపాధి ఆధారిత కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. పిల్లలను సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అభివృద్ధి ఒక్క ఢిల్లీకే పరిమితం కాదని, ప్రతి పల్లెకు చేరుతుందని ఆయన అన్నారు.



## ఎలక్టోరల్ బాండ్లతో గతంలో కంటే మెరుగైన వ్యవస్థ

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

బలరాంపూర్, మార్చి 15 (ప్రజామంటలు): ఎలక్టోరల్ బాండ్లపై దేశంలో ప్రస్తుతం పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఈ విషయంలో సుప్రీంకోర్టు కఠినమైన తీర్పును ఇచ్చిన సంగతి తెలిసిందే. అన్ని జాబితాలను బహిరంగపరచాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల తర్వాత, ఎన్నికల విరాళాలు ఇచ్చే కంపెనీల జాబితా, స్వీకరించే పార్టీల విరాళాల జాబితాను ఎన్నికల సంఘం బహిరంగపరిచింది. ఇన్ని చర్చల మధ్య ఇప్పుడు దీనిపై ప్రభుత్వం నుంచి పెద్ద ప్రకటన వచ్చింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దీని గురించి మాట్లాడుత.. గతంలో కంటే మెరుగైన వ్యవస్థ అని పేర్కొన్నారు. ఇండియా టుడే కాంక్లేవ్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను అడిగినప్పుడు, ఎలక్టోరల్ బాండ్ పరిపూర్ణంగా ఉండకపోవచ్చని, అయితే ఇది మునుపటి వ్యవస్థ కంటే మెరుగైనదని అన్నారు. ఇంతకు ముందు ఉన్న వ్యవస్థ ఇంతకంటే గొప్పది కాదు. ఇది మునుపటి వ్యవస్థ కంటే మెరుగ్గా ఉన్నప్పటికీ. కనీసం పార్టీ ఖాతా నుంచి డబ్బులు వస్తున్నాయని, వాటి డేటా అందుబాటులో ఉందన్నారు. ఇప్పుడు ప్రతి పార్టీకి చేరుతున్న డబ్బు తెల్లగా ఉందని ఆర్థిక మంత్రి అన్నారు. మెరుగైన సిస్టమ్ వచ్చే వరకు, మేము ఇప్పటికే నవీకరించబడిన సిస్టమ్‌లో పని చేస్తున్నామన్నారు. ఒక విధంగా ఎలక్టోరల్ బాండ్ సిస్టమ్ బాగోలేదని ఒప్పుకున్నారు. ఇది కాకుండా, ఇప్పుడు మన ప్రయత్నాలు మెరుగైన అభివృద్ధిని తీసుకురావాలని నిర్మల అన్నారు. పారదర్శకత ఉండాలని, ఇది మునుపటి వ్యవస్థ కంటే మెరుగ్గా ఉందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఎలక్టోరల్ బాండ్ కేసు ఇంకా కోర్టులో నడుస్తోందన్నారు. ఎస్‌బీఐ డేటాను సమర్పించిందని ఆమె తెలిపారు. ఈ వ్యవస్థ మంచిది కాదు, కానీ పరిపూర్ణ వ్యవస్థ వచ్చే వరకు, ఇది మునుపటి వ్యవస్థ కంటే మెరుగైనదన్నారు. కోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా నేను ఏమీ అనడం లేదని సీతారామన్ అన్నారు. పార్టీకి నగదు రూపంలో విరాళాలు ఇచ్చే బదులు కనీసం అకౌంట్ ద్వారా అయినా డబ్బు వస్తే మంచిదని, దాని గురించిన సమాచారం అయినా మిగిలిపోతుందని చూపించే ప్రయత్నం మాత్రమేనని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థపై నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థ మంచి వేగంతో అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఎక్కడ ఒత్తిడి ఉంది. అయితే భారత్ వృద్ధి బాగానే కనిపిస్తోంది. పెద్ద సంఖ్యలో విదేశీ ఇన్వెస్టర్లు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. కాన్క్లేవ్ మొదటి రోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చతో ఇది ప్రారంభమైంది. 2030 నాటికి భారతదేశాన్ని 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలు, ప్రయత్నాల గురించి ఆర్థిక మంత్రి వివరణాత్మక సమాచారాన్ని ఇచ్చారు. మరోవైపు ఎలక్టోరల్ బాండ్లపై కూడా నిర్మలా సీతారామన్ చర్చించారు.



## రచయితలకు, కవులకు ఆహ్వానం

**కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆగిపోయిన "నేటి కథ" శీర్షిక మళ్ళీ ప్రారంభిస్తున్నాం. అలాగే కవితలను కూడా వారంలో ఒక రోజు ప్రచురించనున్నాం. మీ రచనలను, సామాజిక స్పృహతో, నేటి తరానికి మన సంస్కృతి, వారసత్వాన్ని అందించే కథలకు, కవితలను ఆహ్వానిస్తున్నాం. మీ కాలానికి పదను పెట్టి, సమాజాన్ని తీర్చిదిద్దే రచనలను సృష్టించాలని, తార్కిక, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే విధంగా, సామాజిక అంశాలను కథావస్తువుగా తీసుకొని రచనలు చేయాలని మా విజ్ఞప్తి. మీ రచనలను ఈ కింది ఈ మెయిల్ కు పంపండి. మీ రచనతో పాటు హామీని, మీ పూర్తి చిరునామాను, ఫోటో ను కూడా జతచేయడం మరవకండి. మీ రచనలను వర్డ్ డాక్యుమెంట్, పేజ్ మేకర్ 7.0 ఓపెన్ ఫైల్ గా మాత్రమే పంపండి. కథలను 400- 500 ల పదాలకు పరిమితం చేస్తే బాగుంటుంది.**

**ఇక మీదే ఆలస్యం ..**

Email : mantalukathalu@gamil. Com

**ఎడిటర్.**

## ఎలక్టోరల్ బాండ్లను మొదటి నుంచి వ్యతిరేకించాం

### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,మార్చి15 (ప్రజామంటలు): ఎలక్టోరల్ బాండ్లను మొదటి నుంచి తాము వ్యతిరేకించినట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కే. నారాయణ తెలిపారు. రాజకీయాలను ధ్వంసం చేసేందుకే ఎలక్టోరల్ బాండ్లను తీసుకొచ్చారని మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. ఎస్బీఐ వ్యవహారశైలి సరిగా లేదు.. ఎస్బీఐ దగ్గర వివరాలు అందించే టెక్నాలజీ లేదా ? అని ప్రశ్నించారు. సమయం లేదు అని దొంగలను కాపాడేందుకే ఎస్బీఐ వివరాలు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. ఏ పార్టీకి ఇచ్చారో సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఎవరెవరికి, పార్టీలకు ఎంత ఇచ్చారో లెక్క తేలాలని నారాయణ పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఇచ్చిన లెక్కలు చెప్పాల్సిందే.. పారదర్శకత ఉండాల్సిందేనని నారాయణ తెలిపారు. దొంగలను, రాజకీయ పార్టీలను కాపాడేందుకు చేసే ప్రయత్నం సరికాదని నారాయణ ఆరోపించారు. లెక్కలు ఇవ్వని అధికారులను విచారణ చేసి జైల్లో వేయాలని పేర్కొన్నారు. అధికారుల వెనుక కేంద్ర పెద్దలున్నారు.. ప్రధాని, కేంద్ర హెూంమంత్రి బాధ్యత వహించాలని తెలిపారు. రాజకీయాలను ధ్వంసం చేసేందుకే ఎలక్ట్రోరల్ బాండ్లను తీసుకొచ్చారు.. క్విడ్ ప్రో కో లాభపడిన అందరి వివరాలు బయటకు రావాలని ఆయన కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.. ఎస్‌బీఐ అందజేసిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఈసీ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. అయితే, ఆ వివరాల్లో ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసిన కొన్ని సంస్థలపై గతంలో సీబీఐ, ఈడీ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడులు చేశాయనే అంశం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. డేటా ప్రకారం, రాజకీయ పార్టీలకు అత్యధికంగా విరాళం ఇచ్చిన మొదటి 30 కంపెనీల్లో 15 కంపెనీలకు పైగా ఈడీ, సీబీ, ఆదాయ పన్ను శాఖల నుంచి దర్యాప్తును ఎదుర్కొన్నాయి.

# వస్తువులు కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలి

## బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన

జమ్మికుంట మార్చ్ 15 (ప్రజామంటలు): వస్తువులు కొనుగోలు చేసినప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు.ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శుక్రవారం బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జమ్మికుంట బాల వికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ మహిళలు చైతన్యవంతులు కావాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళా లోకం చైతన్యవంతమై సమాజంలో జరిగే మోసాలపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నప్పుడే మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చునని అన్నారు. తల్లి గర్భంలో ఉన్న పిల్లల నుండి కాటికి పోయే శవం వరకు అందరూ వినియోగదారులేనని వినియోగదారుల పరిరక్షణ చట్టం 1986లో వచ్చినప్పటికీ ప్రభుత్వాలు పగడ్బందీగా అమలు చేయలేకపోవడం వల్ల పాశు పథాస్త్రం లాంటి ఈ చట్టం కూడా మిగతా చట్టాల లాగే నీరు కారిపోతుందని అన్నారు. ఇప్పటికైనా ఈ చట్టం పట్ల సామాన్య ప్రజలలో అవగాహన తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ఆమె అన్నారు. దుకాణాలలో మనము కొనుగోలు చేసే వస్తువుల పైన ముద్రించి ఉన్న లేబుళ్లను నిశితంగా పరిశీలించిన తరువాతనే వస్తువులను కొనుగోలు చేయాలని తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని ఆమె సూచించారు. బిల్లులు తీసుకున్నప్పుడే ఏదైనా మోసం జరిగితే వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చునని కేసు వేస్తే నష్టపోయిన వినియోగదారులకు కోర్టు ఖర్చులతో సహా నష్టపరిహారం చెల్లిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ స్వాతి బాలవికాస సభ్యులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ లో చేరిన మాజీ వైస్ ఎంపిపి

## కండువా కప్పి స్వాగతించిన జీవన్ రెడ్డి

జగిత్యాల మార్చ్ 15 (ప్రజామంటలు): బీఆర్ ఎస్ పార్టీ తిప్పన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులుగా ఉన్న మాజీ వైస్ చైర్మన్ గంగం మహేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసానికి గంగం మహేష్, భారతపు రమేష్, కావటి గంగాధర్ లను స్వాగతించిన జీవన్ రెడ్డి కాంగ్రెస్ ఖండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.



# వల్లభాపూర్ జడ్పి హైస్కూల్లో ఓటుహక్కు అవగాహన సదస్సు

ఎల్కతుర్తి మార్చి 15 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపూర్ గ్రామంలో ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల చేత తల్లిదండ్రుల చేత మానవ హారం ఏర్పాటు చేసి తల్లి తండ్రుల సంకల్పం పత్రం, ఓటరు సంకల్ప పత్రం చదివి అవగాహన కల్పించటం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రపంచం లో భారత దేశం అత్యధిక జనాభా కలిగిన ప్రజాస్వామిక దేశం అని, భారత ప్రజాస్వామ్య సౌధం ఓటు హక్కు అనే పునాది పై నిర్మాణం జరిగిందని, అటువంటి ఓటు హక్కు ను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నిర్భయంగా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా వినియోగించు కోవాలని సూచించారు. రాబోయే లోకసభ ఎన్నికలలో గ్రామ లోని ఓటర్లు అందరూ 100 శాతం ఓటును వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘురాం, వాసంతి, రమేష్, వెంకట స్వామి, శ్రీనివాస్ రెడ్డి, సుహాసిని, శ్రీదేవి, అనిత, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో మంచినీటి ఎద్దడి నివారణకు రూ.6 లక్షలు మంజూరు



మహాదేవపూర్ మార్చి 15 (ప్రజామంటలు): ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు మహాదేవపూర్ మండలం లోని ఐదు గ్రామాలకు రు.6 లక్షలు మంజూరు చేశారని ఎంపీపీ బి. రాణిబాయి రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండలం లోని అన్నారం గ్రామంలో పైపులైన్ నిర్మాణం కోసం రు.రెండు లక్షలు, చంద్రుపల్లి గ్రామంలో పంపుసెట్ ఏర్పాటుకు రు. లక్ష, మద్దులపల్లి గ్రామంలో పైపులైన్ నిర్మాణం కోసం రు.లక్ష, మెట్ పల్లి గ్రామంలో బోరు వేయుటకు రు. లక్ష, యాన్కపల్లి గ్రామంలో బోర్ వేయుటకు రు. రెండు లక్షలు మంజూరు చేశారని ఎంపీపీ బి. రాణిబాయి రామారావు పేర్కొన్నారు. మంచినీటి ఎద్దడి నివారణకు నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబు కు ఎంపీపీ కృతజ్ఞతలు తెలిపారు.

# మోహిజ్ కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం

## మోహిజ్ సతీమణికి కారుణ్యనియామకం - నియామక ఉత్తర్వులను అందజేసిన జెడ్పీ చైర్మన్ దావ వసంత



జగిత్యాల మార్చ్ 15 (ప్రజామంటలు): జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ వద్ద డ్రైవర్ గా పని చేసిన మోహిజ్ ప్రమాదవశాత్తు మరణించిగా కారుణ్య నియామకం కింద వారి సతీమణికి వారి విద్యార్హతలకు అనుగుణంగా సర్టిఫికెట్స్ అన్ని త్వరితగతిన పరిశీలన చేయించి వారికి ఆఫీస్ సబ్ ఆర్డినేటర్ గా నియామకము చేయుచూ ఉత్తర్వులను అందజేసిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్. జెడ్పీ చైర్మెన్, జెడ్పీ సీఈఓ, డిప్యూటీ సీఈఓ మరియు జిల్లా పరిషత్ ఉద్యోగులు సహకారంతో 3 లక్షల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబసభ్యులకు అందజేసి ఔదర్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, డిప్యూటీ సీఈఓ రఘువరణ్ పాల్గొన్నారు.




# బార్ అసోసియేషన్ ఎన్నికల కోసం అధికారుల నియామకం

మెట్టుపల్లి మార్చ్ 15 (ప్రజామంటలు): బార్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ కోసం అధికారుల్ని నియమించినట్టు అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ప్రకటించారు. శుక్రవారం మెట్ పల్లి సీనియర్ సివిల్ కోర్ట్ ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొా%. 2024- 25 బార్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికల నిర్వహణ కోసం న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, పసునూరి శ్రీనివాస్ లను నియమించినట్టు చెప్పారు. అనంతరం దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని అధికారులకు ఆయన అందించారు. త్వరలోనే ఫైనల్ ఓటర్ లిస్ట్ తో పాటు, ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి పగడ్బందీగా ఎన్నికల్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తెడ్డు ఆనంద్, ఉపాధ్యక్షుడు ఒజ్జెల శ్రీనివాస్, న్యాయవాదులు బక్కూరి రమేష్, జేడీ సుధాకర్, నల్ల రాజేందర్, గురిజెల గోపి, కోల అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మోరపల్లి గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు




రాయికల్ మార్చ్ 15 (ప్రజామంటలు): మోరపల్లి గ్రామంలో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్ ప్రారంభించారు. మోరపల్లి గ్రామంలోని సుమారు 320 పశువులకు గాలి కుంటు వ్యాధి వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్య అధికారి డాక్టర్ నరేష్ తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ బోనగిరి మాట్లాడుతూ.... గాలికుంటు వ్యాధి వైరస్ ప్రధానంగా గాలి, వ్యాధిగ్రస్త పశువుల విసర్జితాల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన పశువులలో నోటి పుండ్లు, కాలి గిట్టల మధ్యలో పుండ్లు ఏర్పడి లాలాజలం కారుతుంది. పాల దిగుబడి కూడా గణనీయంగా తగ్గుతుంది. మేత సరిగా మేయక నీరసించి చివరకు చనిపోతాయి. కాబట్టి గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు 3 నెలల వయసు దాటిన జీవాలకు వేయించుకోవాలి అని సహాయ సంచాలకులు డాక్టర్ నరేష్ బోనగిరి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ పత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ భూమా రెడ్డి, పశు వైద్యాధికారి గడ్డం నరేష్, రైతులు వేణు రావు, భీంరావు, రాం మోహన్, పశువైద్య సిబ్బంది నాగేందర్, అనిల్, పోచయ్య, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి. విద్యార్థులకు కంపాక్స్ బాక్స్ లు అందజేసిన పోలీస్ కానిస్టేబుల్

బుగ్గారం మార్చ్ 15 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రములోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల లోని 44 మంది పదవ తరగతి విద్యార్థినీ - విద్యార్థులకు శుక్రవారం పోలీస్ కానిస్టేబుల్ ఉయ్యాల వెంకటేష్ గౌడ్ కాంపాక్స్ బాక్స్ లు అందజేశారు. పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న పిల్లలకు పరీక్షల పట్ల తగు అవగాహన కల్పించారు. వారికి అవసరమైన విధంగా కాంపాక్స్ బాక్స్ లు అందజేయడం పట్ల వెంకటేష్ గౌడ్ ను పలువురు ప్రముఖులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నాడి మనోహర్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు. పిల్లలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పులి రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ములుకనూర్ లో బీఎస్పీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ జయంతి వేడుకలు

## బహుజన నాయకునికి 'భారతరత్న' ఇవ్వాలని డిమాండ్ - హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నడిగోటి నరేష్



భీమదేవరపల్లి మార్చ్ 15 (ప్రజామంటలు): బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరాం 90 వ, జయంతి వేడుకలను మండల బిఎస్పీ నాయకులు ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పులి నీరజ, హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నడిగోటి నరేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ కాన్షిరాం బహుజనులకు చేసిన సేవలకుగాను భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు తూముల స్వామి, వడ్లూరి కుమార్, మాజీ మండల అధ్యక్షులు తాడూరు చిరంజీవి, గడిపే బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి గడిపే సందీప్, తెలంగాణ అంబేద్కర్ సంఘం కన్వీనర్ ఎల్తూరి ప్రేమ్ రాజ్, కో. కన్వీనర్ కొమ్ముల రవీందర్, నద్దునూరి విజయ్, మిడిదొడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తలసానిని సన్మానించిన స్కూల్ కమిటీ

సికింద్రాబాద్ మార్చి 15 (ప్రజామంటలు): భోలక్ పూర్ లోని మేకలమండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన భవన నిర్మాణంలో భాగంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ 65 లక్షల నిధులను మంజూరీ ఇప్పించిన స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస యాదవ్ ను ఉన్నత పాఠశాల సాధన కమిటీ సభ్యులు, పేరేంట్స్ సన్మానించారు. శుక్రవారం ఎమ్మెల్యేను కలిసిన వీరు పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సౌకర్యార్థమై చేపడుతున్న పనులకు నిధుల మంజూరీ కి కృషి చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సాధన కమిటీ కన్వీనర్, జర్నలిస్టులు ఈ.చంద్రశేఖర్, వీజే శేషగిరిరావు, బీ. నర్సింగరావు, బీఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేషన్ రాజు, స్టూడెంట్స్ పేరేంట్స్ పాల్గొన్నారు.



# కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం



ధర్మసాగర్ మార్చి 15 (ప్రజామంటలు): అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు రణదీర్ ,రాపాకపల్లె కు చెందిన కందుకూరి సుర్జాన, కందుకూరు సుదర్శన్ అనారోగ్యం తో బాధపడుతూ హన్మకొండ రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి. అండగా ఉంటానని అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఆయన వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





## ధర్మపురి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనవలసినదిగా సీఎం రేవంత్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత

ధర్మపురి మార్చ్ 15 (ప్రజామంటలు):
మార్చి20 నుండి ఏప్రిల్ 01 వరకు జరుగనున్న జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనవలసినదిగా కోరుతూ శుక్రవారం రోజు ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంతురెడ్డి కి హైదరాబాదులోని తమ నివాసంలో ఆహ్వానం తో పాటు శేష వస్త్ర ప్రసాదం చిత్రపటం ను స్థానిక శాసనసభ్యులు -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ సంగనభట్ల.దినేష్ తదితరులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ పాలెపు ప్రవీణ్, కుమార్ శర్మ , సూపరింటెండెంట్ కిరణ్,ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నంభి నరసింహ మూర్తి , జూనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా కృత్రిమ మేధ పై సమావేశం






జగిత్యాల మార్చ్ 15 (ప్రజామంటలు):
కమిషనర్ పౌరసరఫరాల, హైదరబాద్ ఆదేశముల మేరకు శుక్రవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవము 2024 సందర్భముగా జిల్లా సమీకృత కార్యాలయములోని 2వ అంతస్తులోని రూమ్ నెం 208 సమావేశ మందిరములో "వినియోగదారుల కొరకు న్యాయమైన మరియు భాధ్యత యుతమైన కృతిమ మేదస్సు" అనే అంశము పై సమావేశము ఏర్పాటు చేసినారు.ఈ సందర్భముగా అదనపు కలెక్టర్, జగిత్యాల మాట్లడుతూ.... వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడము మరియు పరిష్కరించడము కోసము భారత ప్రభుత్వము కొత్త వినియోగదారుల చట్టము, 2019 రూపొందించని తెలిపినారు. అలాగే వినియోగదారులు ప్రతి వస్తువు బిల్లు మరియు నాణ్యత ప్రమాణాలతో సరకులను పొందవలను అని లేదేంటే కాన్స్యుమర్ ఫోరం నందు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపినారు. ఇట్టి సమావేశములో జిల్లా పౌరసరఫరా అధికారి, జగిత్యాల జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ ఇంచార్జ్, తూనికలు మరియు కొలతల అధికారి పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది, చౌకధరల దుకాణముల డీలర్లు, ఎల్ పిజి డీలర్లు మరియు పెట్రోల్ బంక్ డీలర్లు పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధికి 25 కోట్ల సెంట్రల్ రోడ్ ఫండ్ నిధుల మంజూరు

### అంతకపేట నుండి కొత్తకొండ వరకు త్వరలో పనులు ప్రారంభం

### బండి సంజయ్ కృషి, చొరవతో నిధుల మంజూరు

### స్వీట్లు పంపిణీ చేసిన బిజెపి శ్రేణులు

### బిజెపి భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు, పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్

మండల అభివృద్ధి కోసం బండి సంజయ్ చొరవతో 25 కోట్ల రోడ్డు పనులకు అక్కనపేట మండలం అంతక్ పేట నుంచి కొత్తకొండ గ్రామం వరకు 25 కోట్ల రూపాయలు సెంట్రల్ రోడ్ ఫండ్ నుండి నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో కొత్తకొండ గ్రామంలో ప్రజలకు స్వీట్లు పంచారు. కొత్తకొండ గాంధీ సర్కిల్లో టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి లక్ష్యంగా బండి సంజయ్ కుమార్ అహర్నిశలు కష్టపడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు బలహీన వర్గాల కోసం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కోసం నేనున్నానని వెన్నంటి ఉండే వ్యక్తి బండి సంజయ్ కుమార్ అని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి బండి సంజయ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, ప్రధాన కార్యదర్శులు గోదల సంపత్, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు, అంబీర్ కవిత, పిల్లి రవీందర్, మెట్టు అశోక్ రావు, నాగవెల్లి సంపత్, కంకల సదానందం, ముంజల నారాయణ, అఖిల్, భైరవని అనిల్, సొప్పరి నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

**విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలి**

**మహిళల భద్రత మరియు రక్షణకి షీ టీమ్స్ తో మరింత భరోసా**

**పిర్యాదు చేయవలసిన జిల్లా షీ టీమ్ నెంబర్ 8712670783**

కోరుట్ల మార్చ్ 15 (ప్రజామంటలు):
జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోరుట్ల లో షీ టీం,ఏ ఎచ్టీయూ టీమ్, కళాబృందం, బరోస సెంటర్ వారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొరుట్ల ఎస్సై శ్వేత మాట్లాడుతూ%ొ%.మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ





తరపున షీ టీమ్, ఎ.హెచ్.టి.యూ. టీమ్, కళాబృందం, బరోస సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు వీటి ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 8712670783 వాట్సప్ ద్వారా కూడా పిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల గురించి విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీ టీం ఫోన్ నెంబర్ 8712670783 కి కాల్ చేసిన కాని, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీమ్స్ సహాయం పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వాసవి, ఎ.ఎస్.ఐ. లు వలీ బెగ్, ఉమెన్ కానిస్టేబుల్ లు సౌజన్య, పూజిత, మంజుల, మరియు లెక్చరర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.






## పద్మశాలి కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకం

ధర్మపురి, మార్చి 15 (ప్రజామంటలు):
పద్మశాలి కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు నక్క రాజేందర్, మచ్చ సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి కొంక వరప్రసాద్, ఉపాధ్యక్షుడు వేముల నరేష్, నాయకులు వేముల రాజేశ్, గుడ్ల రవి, వేముల ప్రభాకర్, శంకర్, వేలగందుల నాగ భూషణం, మామిడాల రవీందర్,వేముల రాజన్న, గాజుల గణేష్, వేలగందుల రవి, పోరండ్ల చంద్రయ్య, కటకం రాజన్న, వేముల మల్లేష్, అయ్యోరి సత్యం, వేముల గోపి, అన్నందాసు తరుణ్, నవీన్, గుర్రం శ్రీనివాస్, మ్యాన అనిల్, తదితరులు పాల్గొన్నారు.







## నవ్వులు ఆరోగ్యమునకు సులభ సాధనం

### అందరికీ ఆరోగ్యం మహాభాగ్యం పేరిట సేవలందిస్తున్న వెంకటాచారి

మల్కాజిగిరి మార్చ్ 15 (ప్రజామంటలు):
నవ్వులు ఆరోగ్యమునకు సులభ సాధనమని ఏబిసి లాఫర్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ కోచ్ సిహెచ్ వెంకటాచారి అన్నారు. ప్రతినిత్యం మల్కాజిగిరిలోని సఫిల్ కూడా మినీ ట్యాంక్ బండ్ పై ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో ఉచితంగా హాస్యం మరియు వ్యాయామము కార్యక్రమాలను గత 17 సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రదేశాల్లో లాఫర్ క్లబ్బులు నిర్వహిస్తున్నట్లు చారి తెలిపారు. ప్రతినిత్యం ఉదయం 6:30 నుండి 7:30 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతున్నదని తెలిపారు. కాగా శుక్రవారం ఓ జంట వివాహ వార్షికోత్సవ వేడుకలు క్లబ్ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. క్లబ్ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. పుట్టినరోజు వేడుకలు, వివాహ వార్షికోత్సవ వేడుకలు, తదితర కార్యక్రమాలు క్లబ్ సభ్యుల సమక్షంలో నిర్వహించుకుని అల్పాహార విందులు జరుపుకుంటారని తెలిపారు. ఆరోగ్యానికి సులభ సాధనం హాస్యముతో కూడిన వ్యాయామము అన్న నినాదం సార్థకం చేస్తూ సభ్యులు వయోభారం కలిగి ఉన్నవారు ఆరోగ్యమే మహాభాగ్యము గా భావించి మహిళలు, పురుషులు ప్రతినిత్యం సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ పై లాఫర్ క్లబ్ నిర్వహిస్తూ "ఆరోగ్య సాధన క్షేత్రంగా" మార్చారని వెంకటాచారి తెలిపారు.

## బావిలోపడ్డ ఓ అరుదైన జాతి పిల్లి

### మాను పిల్లి లేదా పునుగు పిల్లి గా అనుమానాలు

### రెస్క్యూ టీమ్ సాయంతో జూ పార్క్ కు తరలింపు



భీమదేవరపల్లి మార్చ్ 15 (ప్రజామంటలు):
మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఓ రైతు వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు అరుదైన జాతి పిల్లి పడగా గ్రామానికి చెందిన రేణికుంట్ల రాజు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించడంతో సకాలంలో స్పందించి రెస్క్యూ టీమ్ సాయంతో కాపాడారు. అనంతరం అటవీశాఖ జూ పార్కుకు తరలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ, వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆరోగ్యంగా ఉంటే తిరుపతి జూ పార్కుకు తరలిస్తామని అన్నారు. ఇటువంటి అరుదైన జాతి పిల్లులు శేషాచల అడవుల్లో ఎక్కువ సంచరిస్తాయని సమాచారం.

## పల్లా సాకారంతో వేసవికాలంలో రైతులకు సాగునీరు



వేలేరు మార్చ్ 15 (ప్రజామంటలు):
వేలేరు మండలం లోని గుండ్లసాగర్ పెద్ద చెరువు కీ పైపు లైన్ మంజూరు 2020 మే లో అయినది. గుండ్లసాగర్ పెద్దచెరువు నుండీ షోడశపల్లి మీదికుంట లోకి మీది కుంట మత్తడి పోస్తే నల్ల చెరువు లోకి వస్తాయి నల్ల చెరువు మత్తడి పోస్తే మల్లికుదుర్ల చెరువులోకి వస్తాయి. 27-02-2023 రోజున ఐటీ శాఖ మంత్రి తారక రామారావు గారితో ప్రారంభించారు. ఇనాగరేషన్ షోడశపల్లి క్రాస్ దగ్గర చేశారు. 105 కోట్లు ఫస్ట్ పేస్ వర్క్ కంప్లీట్ అయినది. పీచర సమ్మక్క కీ దగ్గరలో నీళ్ళు స్టార్ట్ అయితే అవి లోకియతండా తిప్పాయకుంట కీ పోతాయి తిప్పాయ కుంట మత్తడి పోస్తే మిరపకుంట లోకి పోతాయి. మిరపకుంట మత్తడి పోస్తే వెలేరు పెద్ద చెరువులోకి వెళ్ళుతాయి. ఇదే ఫస్ట్ పేస్ లోనే పులి గుట్ట దగ్గర ఒక పాయింట్ కుడా రోడ్డు పౌల్ట్రీ ఫార్మ్ దగ్గరా ఒక్క పాయింట్ నుండీ షోడశపల్లి ఎర్రకుంట మరియు మద్దిరాలకుంట కీ నారాయణగిరి కీ కుడా ఈ పాయింట్స్ తోనే నీళ్ళు పోతాయి. రెండో ఫేస్ లో గండి రామారం లో వర్క్ స్టార్ట్ చేస్తే గండిరామారం నుండీ పైప్ లైన్ తోనే కన్నారం కీ వస్తాయి కన్నారం నుంచి పీచర రెండూ చెరువులు మరియు మద్దెలగూడెం మరియు శాలపెల్లి చిటపటాల చెరువు కీ నీళ్ళు వస్తాయి. ఫస్ట్ ఫేస్ వర్క్ కంప్లీట్ రెండో పేస్ వర్క్ అయితే మిగతా అన్నీ గ్రామాలకు నీళ్ళు వస్తాయ్ వేలేరు మండల ప్రధాత అభివృద్ధి ప్రధాత డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డీ. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చారు. పల్లా రాజేశ్వర్ రెడ్డీ తీసుకొని వచ్చారు. ఈ విషయం మొత్తం వెలేరు మండల ప్రజలందరికీ తెలుసూ కొందరికి ఏమీ తెలియదు కాని ఒకరు తెచ్చినా దానిని మేమూ చేశాము అనటం కరెక్టు కాదు.వెలేరు అభివృద్ధి ప్రధాత ఎవరూ అని అడుగుతే 3 సంవత్సరాల పిల్లవాడు కూడ జనగామ ఎమ్మెల్యే డాక్టరు పల్లా రాజేశ్వర్ రెడ్డీ కి రైతులు మండల ప్రజల తరపునుంచి ధన్యవాదాలు తెలిపిన వేలేర్ మండల జడ్పిటిసి సభ్యురాలు చాడ సరిత విజేందర్రెడ్డి.

## ఎంపీ అరవింద్ సమక్షంలో పలువురు బీజేపీ లో చేరిక







జగిత్యాల మార్చ్ 15 (ప్రజామంటలు):
పట్టణానికి చెందిన గోవింద పల్లె బిఆర్ఎస్ కంటెస్టెడ్ కౌన్సిలర్ కొలగాని లచ్చన్న, మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి భారతపు లింగారెడ్డి, జగిత్యాల పట్టణ మున్నూరు కాపు సంఘ డైరెక్టర్ ముసుకే శ్రీను , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇనుగుర్తి భూషణం నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యా నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణిప్రవీణ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, కాసెట్టి తిరుపతి మరియు తదితరులు పాల్గొన్నారు.



2023-24 సంవత్సరానికి గాను శ్రీ నిధి లోన్స్ మహిళలకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలు మంజూరు చేయడంతో హర్షిస్తూ జగిత్యాల ఇందిరా భవన్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన మహిళా సంఘాల సభ్యులు

# నిజాం అరాచకాలకు అద్దం పట్టిన రజాకార్ చిత్రం

1947 సంవత్సరంలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది, కానీ హైదరాబాద్‌కి మాత్రం స్వాతంత్ర్యం రాలేదు. హైదరాబాద్‌తో పాటు మిగతా తెలంగాణ ప్రాంతం నిజాంల పాలనలో వుండింది. ఖాసిం రజ్వీ నిజాం పాలనలో రజాకార్ సైన్యాన్ని ఏర్పాటు చేసి, హిందూ ప్రజలపై దాడులు చేయడమే కాకుండా.. హైదరాబాద్‌ని భారతదేశంలో విలీనం కాకుండా అడ్డుకున్నాడు. నిజాం పాలనకు, రజాకార్ సైన్యానికి తెలంగాణ ప్రజలు ఎదురొడ్డి చేసిన పోరాటమే 'తెలంగాణ విముక్తి పోరాటం'. ఖాసిం రజ్వీ స్థాపించిన రజాకార్ సైన్యం ప్రజలపై ఎటువంటి ఘాతుకాలకు పాల్పడింది, దానికి ప్రజలు ఎలా ఎదురుతిరిగారు, అప్పటి భారత ప్రభుత్వం ఎలా స్పందించింది? అనే నేపథ్యంలో తీసిన సినిమా ఇది. యాట సత్యనారాయణ దర్శకుడు, గూడూరు నారాయణ రెడ్డి నిర్మాత. చరిత్ర ఆధారంగా తీసిన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ హోం మంత్రిగా దేశంలోని సంస్థానాలను, రాజ్యాలను భారతదేశంలో విలీనం చేయడానికి ప్రయత్నం చేస్తారు. కానీ హైదరాబాద్ రాజు నిజాం మాత్రం ఒప్పుకోకుండా స్వంతత్రంగా వ్యవహరించాలని అనుకుంటాడు. ఖాసిం రజ్వీ అతని ప్రైవేట్ ఆర్మీ అయిన రజాకార్ సైన్యంతో, అప్పటి నిజాం ప్రధాని లాయక్ అలీ ఖాన్ తో హైదరాబాద్‌ను పాకిస్తాన్ దేశం సహాయంతో తుర్కిస్తాన్‌గా మార్చడానికి ఒక కుట్ర పన్నుతాడు. అందుకు తమ రాజ్యంలోని హిందూ ప్రజలని హింసించి, వారిపై అనేకరకాలైన దాడులు చేస్తూ, వాళ్ళని మతం మార్చుకోవాల్సిందిగా ఒత్తిడి తెస్తాడు. తెలుగు, కన్నడ, మరాఠీ లాంటి అనేక భాషలను నిషేధించి కేవలం ఉర్దూ మాత్రమే ఉండాలని చట్టం తెస్తాడు. తమకి ఇష్టమొచ్చిన రీతిలో ప్రజలపై పన్నులు విధిస్తూ, ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్ సైన్యం ఒక మారణహోమాన్ని సృష్టిస్తుంది. వారికి ఎదురు తిరిగిన గ్రామాలను స్మశానవాటికలా తయారు చేస్తారు. అప్పటి భారత హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం పాలన చేస్తున్న మారణ కృత్యాలను తెలుసుకొని సైనిక చర్యకి పూనుకోవాలని అనుకుంటారు. నిజాం పాకిస్తాన్ సహాయం కోరి, భారత సైన్యం రాకుండా తెలంగాణ ప్రాంత సరిహద్దులన్నింటినీ మూసివేస్తాడు. ఇటువంటి పరిస్థితుల్లో

భారత సైన్యం ఏవిధంగా హైదరాబాద్ చేరుకుంది, ఎలా నిజాం పాలనకి చరమగీతం పాడింది? తెలంగాణ ప్రజలు ఎటువంటి పోరాటం చేశారు? ఇవన్నీ 'రజాకార్' సినిమాలో చూపారు. హిందూ స్త్రీ కనపడితే చాలు అప్పట్లో ఎంత పైశాచికంగా రజాకార్ సైన్యం ప్రవర్తించారు అన్నది చరిత్ర పుటల్లో చెప్పే సత్యాలు. ఈరోజుకి మన పూర్వీకులని అడిగితే చెబుతారు. మత మార్పిడులు, అనేకరకాలైన పన్నులు, మాటవినని ప్రజలను చిత్ర హింసలకు గురిచేయడం, సజీవ దహనాలు, ఒకటేమిటి రజాకార్ సైన్యం ఒక మారణహోమం సృష్టించింది. అవన్నీ దర్శకుడు వెండితెరపై కళ్ళకు కట్టినట్టుగా చూపించాడు. తెలంగాణ ప్రజలనుండి ఒక్కొక్క నాయకుడు రజాకార్ సైన్యానికి ఎదురొడ్డి నిలబడటం, ప్రజాసమీకరణ చేయడం, చివరికి సైన్యం చేతిలో ఓడిపోవటం, అవన్నీ దర్శకుడు చక్కగా చూపించగలిగాడు. అలాగే భైరాన్ పల్లె గ్రామ వాసుల సాయుధ పోరాటం.. ఈశ్వరయ్య, గండయ్య టీమ్ నిజాం ప్రభువుపై బాంబు దాడి, ఇవన్నీ బాగుంటాయి. ఇది అందరికీ తెలిసిన కథే అయినా, కమ్యూనిస్ట్‌ల పాత్ర కూడా కీలకం. మొత్తం మీద దర్శకుడు యాట సత్యనారాయణకి కథపై పట్టుతో వున్నది వున్నట్టుగా తీసి చూపించడంలో కృతకృత్యులయ్యారు. ఇక నటీనటుల విషయానికి వస్తే ఖాసిం రజ్వీ పాత్రలో రాజ్ అర్జున్ ఆ పాత్రలో జీవించేశాడనే చెప్పాలి. హావభావాలు, అతని నటన, అసలు నిజంగా ఖాసిం రజ్వీ తెరమీద కనిపించాడు అన్నంత అద్భుతంగా పోషించారు. అతని చేత అంతలా చేయించిన దర్శకుడిని ప్రశంసించాలి. అలాగే నిజాంగా మకరంద్ దేశ్ పాండే ఆ పాత్రలో ఒదిగిపోయాడు. వల్లభాయ్ పటేల్‌గా రాజ్ సప్రూ మంచి ప్రతిభ కనపరిచాడు. జాన్ విజయ్ నిజాం ప్రధానిగా పరవాలేదు అనిపించాడు. ఇక చాకలి ఐలమ్మగా ఇంద్రజ చేసిన పాత్ర మెరిసింది. రాజా




రెడ్డిగా బాబీ సింహ ఒక ముఖ్య పాత్రలో వచ్చి తళుక్కున మెరుస్తాడు. అనసూయ పాత్ర చిన్నదే అయినా, ఒక బతుకమ్మ పాటలో కనిపించడమే కాకుండా, తరువాత వచ్చే సన్నివేశంలో చేసిన నటన హైలైట్ అని చెప్పాలి. నటి వేదిక సంతవ్వగా కనబడుతుంది. ప్రేమ కూడా ఒక మంచి పాత్ర చేసింది. ఇలా నటీనటులు అందరూ ఎంతో చక్కగా నటించబట్టి సినిమా ఎంతో ఆసక్తికరంగా సాగిందని చెప్పాలి. నిజాం పాలనకు, ఖాసిం రజ్వీ తన రజాకార్ సైన్యంతో చేసిన మతోన్మాద మారణ హోమానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ఎటువంటి సాయుధ పోరాటం చేశారు, ప్రజలు ఎలా తిరగబడ్డారు అనేది చరిత్ర పుటల్లో, పుస్తకాల్లో వున్న కథకి అద్భుతమైన తెర రూపం ఇచ్చాడు దర్శకుడు యాట సత్యనారాయణ.



## ఆనంద్ దేవరకొండ బర్త్‌డే

### డ్యూయెట్ సినిమా నుంచి లుక్ విడుదల

ఆనంద్ దేవరకొండ చేసిన అతి తక్కువ సినిమాలతోనే హీరోగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు.

రీసెంట్‌గా వచ్చిన 'బేబీతో బ్లాక్‌బస్టర్ హిట్‌ని సైతం సొంతం చేసుకున్నారు. కెరీర్ ప్రారంభం నుండి వైవిధ్యమైన పాత్రలను ఎన్నుకుంటూ.. హీరోగా తన రూటే సెపరేటు అనిపించుకున్న ఆనంద్ దేవరకొండ చేస్తున్న మరో విభిన్న చిత్రం 'డ్యూయెట్'. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ 'డ్యూయెట్' చిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మిథున్ వరదరాజ కృష్ణన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. మార్చి15

శుక్రవారం ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ 'డ్యూయెట్' సినిమా నుండి.. ఆయన నటిస్తున్న మదన్ క్యారెక్టర్ లుక్‌ను రిలీజ్ చేశారు. మనసంతా ప్రేయసిని నింపుకున్న ప్రేమికుడిగా ఆనంద్ దేవరకొండ ఈ లుక్‌లో దర్శనమిస్తున్నారు. ఈ పోస్టర్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. త్వరలోనే ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఓ డిఫరెంట్ ప్రేమ కథగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా ఈ సినిమా ఉంటుందని, ఆనంద్ కెరీర్‌లో మరో మంచి చిత్రంగా నిలబడుతుందని చెబుతూ.. ఆనంద్‌కు మేకర్స్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకటేశ్ ఇంట పెళ్లి సందడి

టాలీవుడ్ హీరో వెంకటేశ్ ఇంట పెళ్లి సంబరాలు మొదలయ్యాయి. ఆయన రెండో కుమార్తె హయ వాహినికి విజయవాడకు చెందిన ఓ డాక్టర్ కుమారుడితో వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం మెహందీ వేడుకను ఘనంగా నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫొటోలను నమ్రతా శిరోద్కర్ షేర్ చేయగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు.గతేడాది అక్టోబర్‌లో హయ వాహిని నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేడుకకు చిరంజీవి, మహేశ్ బాబు, రానా, నాగచైతన్య హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఇప్పుడు పెళ్లికి కూడా టాలీవుడ్ ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. రామానాయుడు స్టూడియో ఈ వివాహానికి వేదిక కానున్నట్లు సమాచారం. వెంకటేశ్, నీరజ దంపతులకు నలుగురు పిల్లలు. ఆశ్రిత, హయ వాహిని, భావనతో పాటు కుమారుడు అర్జున్ ఉన్నారు. పెద్ద కుమార్తె పెళ్లి 2019లో జరిగింది. ప్రస్తుతం ఆమె విదేశాల్లో ఉంటున్నారు.

## మంచి సినిమా అయితే ఆడుతుంది

### సౌత్..నార్త్ తేడా లేదన్న బన్నీ




మేమంతా ఒకటే.. మేము మేము బాగానే ఉంటాం. మీరు కూడా కలిసికట్టుగా ఉండాలని తరచూ స్టార్ హీరోలు ఫ్యాన్స్‌కు హితబోధ చేస్తుంటారు. పరిశ్రమలో హీరోల మధ్య పోటీ ఉన్నా లేకున్నా సోషల్ మీడియాలో ఫ్యాన్స్ మధ్య వార్, లేదా సౌత్ ఇండస్ట్రీ వర్సెస్ బాలీవుడ్ ఇండస్ట్రీ అని ఎప్పుడూ వాదన జరుగుతూనే ఉంటుంది. ఎన్నో సందర్భాల్లో ఈ విషయాలపై హీరోలు కూడా స్పందించారు. కళకు భాష, ప్రాంతాల తేడా ఉండదని చెబుతుంటారు. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఈ అంశంపై స్పందించారు. ఆరు దశాబ్ధాల బాలీవుడ్ మంచి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. ప్రస్తుతం హిట్ రేట్ తగ్గిందని పరిశ్రమను విమర్శించడం సరికాదు. దక్షిణాది, ఉత్తరాది అన్న తేడా లేదు. రెండూ సోదర భావంతో గౌరవించుకుంటున్నాయి. సౌత్ సినిమాల ప్రభావం నార్త్ పై ఉన్నట్లు అక్కడి సినిమాల ప్రభావం కూడా ఇక్కడ ఉంటుంది. అంతే కానీ సౌత్, నార్త్ అని భేదం లేదు. మంచి సినిమా ఏ భాషలో విడుదల చేసినా ఆడుతుందని అల్లు అర్జున్ తెలిపారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. వైజాగ్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతోంది. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయిక. ఫహాద్ ఫాజిల్, ధనుంజయ, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రధారులు. ఆగస్టు 15న విడుదల కానుంది.

## హ్యాష్ ట్యాగ్ వాడకంలో ప్రభాస్ రికార్డ్



ప్రభాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బయటే కాదు సోషల్ మీడియాలోనూ ఆయనకున్న క్రేజ్ వేరు. 'బాహుబలి'తో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్న ఆయన తాజాగా ఓ అరుదైన రికార్డు దక్కించుకున్నారు. ట్విట్టర్‌లో గతేడాది ఎక్కువ వాడిన హ్యాష్‌ట్యాగ్స్ జాబితాలో ప్రభాస్ పేరు టాప్ ప్లేస్‌లో ఉంది. సంవత్సరంపాటు మన దేశంలో నెటిజన్లు ఎక్కువగా ఉపయోగించిన హ్యాష్‌ట్యాగ్‌లను ఎక్స్ తాజాగా ప్రకటించింది. 'టాప్ హ్యాష్‌ట్యాగ్స్ ఇన్ ఇండియా' పేరుతో ఈ జాబితాను విడుదల చేసింది. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో ప్రభాస్ హ్యాష్‌ట్యాగ్ ఏడో స్థానంలో ఉంది. అలాగే ఆయన నటించిన 'ఆదిపురుష్' తొమ్మిదో ప్లేస్‌లో ఉండటవ విశేషం. ఈ లిస్ట్‌లో ఉన్న ఏకైక హీరో ప్రభాస్ కావడంతో ఆయన ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'శౌర్యాంగ పర్వం' పేరుతో 'సలార్ పార్ట్ 2' రూపొందనుంది. నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తోన్న 'కల్కి 2898 ఏడీ' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్' రూపొందుతోంది. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో రానున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాల తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్'లో నటిస్తారు.

# తొలి మ్యాచ్‌లో చెన్నైని ఢీ కొట్టనున్న బెంగళూరు

నిరీక్షణకు ముగింపు పడబోతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 కోసం కౌంట్ డౌన్ ప్రారంభమైంది. లీగ్ తొలి మ్యాచ్‌లో మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్ కింగ్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడేందుకు సిద్ధమయ్యాయి. చెన్నై హోం గ్రౌండ్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో ఇరు జట్లూ విజయంతో శుభారంభం చేయాలనుకుంటున్నాయి. ఐపీఎల్ 17వ సీజన్ కోసం అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికీ టైటిల్ రుచి చూడని బెంగళూరు జట్టు తన మొదటి మ్యాచ్‌లో ఎలాంటి ప్లేయింగ్ 11తో బరిలోకి దిగనుందో అని అంతా ఎదురుచూస్తున్నారు. గత సీజన్‌లో మాదిరిగానే ఈ సీజన్‌లోనూ విరాట్ కోహ్లి, మాజీ కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిస్‌లు ఇన్నింగ్స్‌ను ప్రారంభించడం చూడొచ్చు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు కోహ్లీ కాగా, ఫాఫ్‌కు కూడా చాలా అనుభవం ఉంది. ఇటీవలే %=జదీ% ముంబై ఇండియన్స్ నుంచి కామెరాన్ గ్రీన్‌ను రూ. 17.5 కోట్లకు ట్రేడ్ చేసింది. ఇటువంటి పరిస్థితిలో, గ్రీన్ నంబర్ 3లో రంగంలోకి దిగవచ్చు. మిడిలార్డర్‌లో వేగంగా పరుగులు సాధించే బాధ్యత అతనిపై ఉంటుంది. గాయం కారణంగా గత సీజన్‌లో ఆడని రజత్ పాటిదార్ 4వ ర్యాంక్‌ను అందుకోవచ్చు. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. అతను 3 మ్యాచ్‌లు ఆడిన 6 ఇన్నింగ్స్‌ల్లో 63 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆస్ట్రేలియా అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్ వెల్ 5వ స్థానంలో బ్యాటింగ్ చేయడం చూడొచ్చు. మ్యాక్స్‌వెల్ బ్యాటింగ్‌కు పేరుగాంచాడు. కేవలం కొన్ని బంతుల్లోనే మ్యాచ్‌ను మలుపుతిప్పగల సత్తా అతడికి ఉంది. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ దినేష్ కార్తీక్ 6వ స్థానంలో ఉన్నాడు. కార్తీక్‌కి ఇదే చివరి సీజన్ అని ఇటీవల వచ్చాయి. ఇటువంటి పరిస్థితిలో, అతను గొప్ప ప్రదర్శనతో వీడ్కోలు చెప్పాలనుకుంటున్నాడు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ తన జట్టుకు ఫినిషర్ పాత్రను పోషించాల్సి ఉంటుంది. మహిపాల్ లోమ్రోర్‌కు %=జదీ% తరపున 7వ నంబర్‌లో అవకాశం లభించవచ్చు. ఐపీఎల్ 2023లో లోమ్రోర్ ప్రత్యేక ప్రదర్శన ఏమీ చేయలేదు. 12 మ్యాచ్‌ల్లో 135 పరుగులు మాత్రమే చేశాడు. రాజస్థాన్ తరపున ఫస్ట్‌క్లాస్ క్రికెట్ ఆడుతున్న మహిపాల్ లోమ్రోర్‌కు భారీ షాట్లు కొట్టే సత్తా ఉంది. అల్జారీ జోసెఫ్ లేదా లాకీ ఫెర్గూసన్ 8వ స్థానంలో చూడవచ్చు. ఫాస్ట్ బౌలర్ విజయ్ కుమార్ వైశాఖ్ 9వ స్థానంలో ఉన్నాడు. గత సీజన్‌లోనే ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. ఐపీఎల్ 2023లో తన ప్రదర్శనతో తనదైన ముద్ర వేశాడు. 7 మ్యాచ్‌ల్లో 9 వికెట్లు తీశాడు. ఇది కాకుండా మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్ బౌలింగ్‌లో చోటు సంపాదించవచ్చు. ఇటీవలే ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో ఆకాశ్‌దీప్ అరంగేట్రం చేశాడు. జస్ప్రీత్ బుమ్రా గైర్హాజరీలో అరంగేట్రం చేసిన ఆకాశ్ దీప్.. బంతితో అద్భుత ప్రదర్శన చేశాడు. 2022 నుంచి ఆర్‌సీబీలో భాగమైన ఆకాశ్ దీప్ ఐపీఎల్‌లో ఇప్పటి వరకు ఆడిన 7 మ్యాచ్‌ల్లో 6 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు మహ్మద్ సిరాజ్ ఐపీఎల్‌లో ఇప్పటి వరకు ఆడిన 79 మ్యాచ్‌ల్లో 78 వికెట్లు సాధించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్రాబబుల్ ప్లేయింగ్ 11: ఫాఫ్ డు ప్లెసిస్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, కామెరాన్ గ్రీన్, రజత్ పటీదార్, గ్లెన్ మాక్స్‌వెల్, దినేష్ కార్తీక్ (వికెట్ కీపర్), మహిపాల్ లోమ్రోర్, అల్జారీ జోసెఫ్/లాకీ ఫెర్గూసన్, విజయ్ కుమార్ వైశాఖ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్.

ఇంపాక్ట్ ప్లేయర్: కర్ణ్ శర్మ.





## టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన
# మాథ్యూ వేడ్

ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్, వికెట్ కీపర్ మాథ్యూ వేడ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. టెస్టు ఫార్మాట్‌కు తాను వీడ్కోలు పలుకుతున్నట్లు వెల్లడించాడు. అయితే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మాత్రం తాను కొనసాగుతానని వేడ్ స్పష్టం చేశాడు. ది షెఫీల్డ్ షీల్డ్ టోర్నీలో టాస్మానియా- వెస్టర్న్ ఆస్ట్రేలియా మధ్య మార్చి 21న మొదలుకానున్న ఫైనల్ మ్యాచ్ తన రెడ్ బాల్ క్రికెట్‌లో ఆఖరిదని తెలిపాడు. టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న వేడ్.. జూన్ 1 నుంచి ఆరంభమయ్యే టీ20 ప్రపంచకప్ 2024పై దృష్టి సారించాడు. మాథ్యూ వేడ్ 2012లో ఆస్ట్రేలియా తరపున టెస్టుల్లో అడుగుపెట్టాడు. వికెట్ కీపర్, బ్యాటర్‌గా జట్టుకు సేవలు అందించాడు. అయితే ఫామ్ కోల్పోవడం, అదేసమయంలో అలెక్స్ క్యారీ రాణించడంతో వేడ్‌కు అవకాశాలు లేకుండా పోయాయి. 2021లో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. కెరీర్‌లో మొత్తంగా 36 టెస్టులు ఆడిన వేడ్.. 1613 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోర్ 117. 36 ఏళ్ల వేడ్ ఆసీస్ తరఫున ఇప్పటివరకు 97 వన్డేలు, 85 టీ20లు ఆడాడు. 'టెస్టు ఫార్మాట్ గేమ్ అందించే సవాళ్లను నేను పూర్తిగా ఆస్వాదించాను. నేను వైట్ బాల్ క్రికెట్ ఆడటం కొనసాగిస్తాను. నా దేశం కోసం ఆడుతున్నప్పుడు బ్యాగీ గ్రీన్ ధరించడం నా కెరీర్‌లో ఎప్పటికైనా హైలైట్‌గా నిలుస్తుంది. టీ20 జట్టులో కొనసాగడానికి ఇది ఉత్తమ సమయం. నేను టీ20 ప్రపంచకప్ 2024లో ఆడడానికి వేచి చూస్తున్నా' అని మాథ్యూ వేడ్ పేర్కొన్నాడు. టీ20 ఫార్మాట్లో మంచి ఫినిషర్‌గా వేడ్ గుర్తింపు పొందాడు. టీ20 ప్రపంచకప్ 2021 టోర్నీలో ఆస్ట్రేలియా టైటిల్ గెలవడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. పాకిస్తాన్‌తో జరిగిన సెమీ ఫైనల్లో 17 బంతుల్లోనే 41 పరుగులు చేసి జట్టును ఫైనల్‌కు చేర్చాడు.

# తొలి మ్యాచ్‌లో కోహ్లీ రికార్డుపై కన్నేసిన ధోని

ఐపీఎల్ 2024 ఫీవర్ మొదలైంది. మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే ఈ సీజన్ తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ అమీతుమీ తేల్చుకోనున్నాయి. అటు విరాట్ కోహ్లీ.. ఇటు మహేంద్ర సింగ్ ధోని.. ఫైట్ కచ్చితంగా ఆర్ఆర్ఆర్‌లో రామ్ చరణ్, ఎన్టీఆర్ మాదిరిగా ఉండటం ఖాయం అని ఫ్యాన్స్ అంటున్నారు. సరే.. ఇదంతా పక్కనపెడితే.. ఈ సీజన్ తొలి మ్యాచ్‌లోనే విరాట్ కోహ్లీ అరుదైన రికార్డుపై కన్నేశాడు తలా ధోని. ఇప్పటిదాకా ఐపీఎల్‌లో కెప్టెన్‌గా అత్యధిక పరుగులు చేసిన రికార్డు విరాట్ కోహ్లీ పేరిట ఉంది. విరాట్ ఆర్సీబీ కెప్టెన్‌గా 41.97 సగటుతో 4994 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 37 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అయితే 2022లో కోహ్లీ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. కానీ ధోని ఈ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గానే బరిలోకి దిగుతున్నాడు. దీంతో కోహ్లీ ఫీట్‌ను ధోని అందుకునే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా ధోనీ ఇప్పటివరకు 4660 పరుగులు చేశాడు. 138 స్ట్రైక్‌రేట్‌తో 22 అర్ధ సెంచరీలు సాధించాడు. ఇక ఈ సీజన్‌లో ధోని మరో 335 పరుగులు చేస్తే చాలు, విరాట్ రికార్డును బద్దలు కొట్టడం ఖాయం. అయితే ఇక్కడొక ఆసక్తికర విషయమేంటంటే.. ధోని ఎక్కువగా లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తాడు. ఒకవేళ బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రమోట్ అయ్యి.. ఆడితేనే ధోని ఈ రికార్డును కొట్టే ఛాన్స్ ఉంది. కేవలం ధోనీ మాత్రమే కాదు, కేఎల్ రాహుల్ కూడా విరాట్ రికార్డును సమం చేయడం లేదా బద్దలు కొట్టే అవకాశం ఉంది. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ అత్యధికంగా 5 సెంచరీలు చేయగా, కెప్టెన్‌గా కేఎల్ రాహుల్ 3 సెంచరీలు సాధించాడు. మరో రెండు సెంచరీలు సాధిస్తే.. కోహ్లీ రికార్డును రాహుల్ సమం చేస్తాడు. ఒకవేళ 3 శతకాలు కొడితే.. విరాట్ రికార్డు బద్దలు కావడం ఖాయం. మరి ఐపీఎల్ 17వ సీజన్‌లో విరాట్ రికార్డును ధోనీ, కేఎల్ రాహుల్‌లో ఎవరో బద్దలు కొడతారో వేచి చూడాలి.





# మళ్లీ గాయపడిన హార్దిక్ పాండ్యా

ముంబై ఇండియన్స్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రోహిత్ శర్మను కెప్టెన్సీ నుంచి తొలగించింది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో, ముంబై ఇండియన్స్ ఐదుసార్లు %ఖూా% గెలిచింది. 17వ సీజన్‌కు ముందు, అతనిని కెప్టెన్సీ నుంచి తొలగించి, హార్దిక్ పాండ్యాకు అప్పగించారు. ముంబై ఇండియన్స్ ఇప్పుడు రోహిత్‌ని మించి చూడాలని ఆలోచిస్తోంది. అందుకే వారు హార్దిక్‌కి కెప్టెన్సీని అప్పగించారు. సరే, %ఖూా% 2024 ప్రారంభానికి ముందు, ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్‌కు ఆందోళన కలిగించే పెద్ద వార్త బయటకు వస్తోంది. హార్దిక్ పాండ్యా మళ్లీ గాయపడినట్లు వస్తున్నాయి. హార్దిక్ పాండ్యా స్ట్రెచర్‌పై పడుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అతడికి గాయాలయ్యాయని, ఫిజియో చికిత్స అందిస్తున్నారని తెలుస్తోంది. ఈ వీడియో వెనుక అసలు నిజమెంతో తెలియలేదు. కానీ.. పాండ్యా ఎక్స్‌ప్రెషన్ చూస్తుంటే ప్రాక్టీస్‌లో గాయపడినట్లు తెలుస్తోంది. అయితే, ఇది ఇంకా ధృవీకరించలేదు. హార్దిక్ పాండ్యా నిత్యం గాయాలు పాలయ్యే ఆటగాడిగా పేరుగాంచాడు. ఇటీవల, అతను ప్రపంచ కప్ 2023 సమయంలో గాయపడ్డాడు. ఆ తరువాత అతను టోర్నమెంట్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఈ ఆటగాడు ఇప్పుడు ఫిట్‌గా ఉన్నాడు. ఆ తర్వాత అతను ముంబై ఇండియన్స్‌కు కెప్టెన్‌గా కూడా ఎంపికయ్యాడు. అయితే ఇప్పుడు మరోసారి హార్దిక్ గాయపడ్డాడని నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పుడు హార్దిక్ నిజంగా గాయపడితే ముంబై ఇండియన్స్ వ్యూహాలన్నీ గల్లంతవుతాయి. అతని బ్యాకప్ గురించి జట్టు ఆలోచించినప్పటికీ, హార్దిక్ లేకుండా ప్లాన్ ఖచ్చితంగా ఉంటుందా లేదా అనేది ఇప్పటికీ పెద్ద విషయం. హార్దిక్ పాండ్యా కొన్ని మ్యాచ్‌లకు అందుబాటులో లేకుంటే, రోహిత్ శర్మ మళ్లీ ముంబై ఇండియన్స్‌కి సారథ్యం వహిస్తాడా అనే ప్రశ్న కూడా తలెత్తుతుంది. ఈ ప్రశ్నలన్నింటి గురించి ఆలోచించడం చాలా తొందరగా ఉన్నప్పటికీ, ముంబై ఇండియన్స్ అభిమానులు ఖచ్చితంగా హార్దిక్ పాండ్యాపై దృష్టి పెడతారు.

# హార్దిక్ ఏమైనా చంద్రుడిపై నుంచి దిగొచ్చాడా?..
## టీమిండియా మాజీ పేసర్ ప్రవీణ్ కుమార్



ఇటీవల బీసీసీఐ విడుదల చేసిన సెంట్రల్ కాంట్రాక్ట్ లిస్ట్ భారత క్రికెట్‌లో పెను దుమారం రేపిన విషయం తెలిసిందే. రంజీల్లో ఆడకుండా బోర్డు ఆదేశాలను ధిక్కరించారనే ఆరోపణల నేపథ్యంలో స్టార్ ప్లేయర్స్ ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌లకు సెంట్రల్ కాంట్రాక్ట్ రద్దు చేసింది. రెడ్‌బాల్ క్రికెట్‌కు దూరంగా ఉంటూ.. రంజీల్లో ఆడకున్నా హార్దిక్ పాండ్యాకు కాంట్రాక్ట్ లిస్టులో చోటు ఇచ్చింది. దీనిపై మాజీ క్రికెటర్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా టీమిండియా మాజీ పేసర్ ప్రవీణ్ కుమార్ బీసీసీఐ తీరును తప్పుపట్టాడు. ఆటగాళ్లందరినీ బోర్డు సమానంగా చూడాలన్నాడు. ఓ యూట్యూబ్ షోలో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. హార్దిక్ పాండ్యా ఏమైనా చంద్రుడిపై నుంచి దిగొచ్చాడా? అని బీసీసీఐని ప్రశ్నించాడు. 'హార్దిక్ పాండ్యా ఏమైనా చంద్రుడిపై నుంచి దొగొచ్చాడా?. హార్దిక్ కూడా ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్‌ల మాదిరిగా దేశవాళీ క్రికెట్ ఆడాల్సింది. అతడికి మాత్రమే ప్రత్యేక నియమాలు ఎందుకు?. కాంట్రాక్ట్ విషయంలో హార్దిక్‌ను కూడా బీసీసీఐ మందలించాల్సి ఉండే' అని ప్రవీణ్ కుమార్ మండిపడ్డాడు. 'హార్దిక్ పాండ్యా దేశవాళీ టీ20 టోర్నీలు ఆడితే చాలదు. మూడు ఫార్మాట్లలోనూ ఆడాలి. ఒకవేళ తాను టెస్టులకు పూర్తిగా దూరమవ్వాలని నిర్ణయించుకుంటే.. బోర్డుకు లేఖ సమర్పించాలి. టెస్ట్ ఫార్మాట్ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించాలి. ఒకవేళ హార్దిక్ టీ20 జట్టుకు మాత్రమే ఆస్తి అని బీసీసీఐ భావిస్తే ఆ విషయాన్ని కూడా స్పష్టంగా చెప్పాలి. బీసీసీఐ ఇలా వ్యవహరించింది కాదు. ఇదే విధానం పాటిస్తే పారదర్శకంగా ఉంటుంది' అని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నాడు. జాతీయ జట్టు తరఫున ఆడనప్పుడు సెంట్రల్ కాంట్రాక్ట్ ఆటగాళ్లంతా దేశవాళీ ట్రోఫీలలో ఆడాలని బీసీసీఐ ఇటీవల నిబంధన విధించిన విషయం తెలిసిందే.

# అతడు ఏమాత్రం ఒత్తిడి గురికాడు: గౌతమ్ గంభీర్

ఐపీఎల్ 2024 మినీ వేలంలో రూ.24.75 కోట్లకు ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ టోర్నీలోనే ఇదే అత్యధిక ధర. ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన స్టార్క్.. 17వ సీజన్ ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. మార్చి 22న టోర్నీ ఆరంభం అవుతుండగా.. మార్చి 23న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో కోల్‌కతా తలపడనుంది. ఈ మ్యాచ్ కోసం కేకేఆర్ సిద్ధమవుతోంది. ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన స్టార్క్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. అతడు ఎలా రాణిస్తాడో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పలువురు ఆటగాళ్లతో కేకేఆర్ మెంటార్ గౌతమ్ గంభీర్ కోల్‌కతాలో అడుగు పెట్టాడు. జట్టుతో పాటు ప్రాక్టీస్ సెషన్‌లో అతడు పాల్గొననున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న గౌతీ.. మిచెల్ స్టార్క్ ధరపై స్పందించాడు. 'మిచెల్ స్టార్క్ ఆస్ట్రేలియా జట్టుకు ఎలాంటి సేవలు అందించాడో మనం చూశాం. కేకేఆర్ తరఫునా మంచి ప్రదర్శన చేస్తాడని భావిస్తున్నా. ఈ సీజన్‌లో అతడు మాకు కీలక ఆటగాడు అవుతాడు. అత్యంత విలువైన క్రికెటర్ అనే ట్యాగ్ స్టార్క్‌ని ఒత్తిడికి గురి చేయలేదు. అతడు తన ఆట తాను ఆడుకుంటూ పోతాడు' అని గౌతమ్ గంభీర్ పేర్కొన్నాడు.'కోల్‌కతా మెంటార్‌గా మళ్లీ రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఎందుకంటే కేకేఆర్‌ను నేను ఓ ఫ్రాంచైజీగా చూడను. జట్టుతో నాకు మంచి అనుబంధం ఉంది. తప్పకుండా అభిమానులకు కేకేఆర్ మీద భారీ అంచనాలే ఉంటాయి. వారిని సంతోషపెట్టేందుకు మేం ప్రయత్నిస్తాం. గత సీజన్లలో మేం పెద్దగా రాణించలేకపోయాం. ఈసారి మాత్రం దాన్ని పునరావృతం కానివ్వం. టైటిల్ లక్ష్యంగా బరిలోకి దిగుతాం' అని కేకేఆర్ మెంటార్ గౌతమ్ గంభీర్ చెప్పుకొచ్చాడు. మిచెల్ స్టార్క్ రెండు ఐపీఎల్ సీజన్లలో మాత్రమే ఆడి 34 వికెట్లు పడగొట్టాడు. దాదాపు 9 ఏళ్ల తర్వాత ఇప్పుడు ఐపీఎల్‌లో ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. అతడు చివరిసారిగా 2018లో ఆడాడు. అప్పుడు రూ.9.4 కోట్లకు స్టార్క్‌ను కేకేఆర్ కొనుగోలు చేసింది.



# ఐపీఎల్ 2024లో రోహిత్ శర్మ రెచ్చిపోతాడా?

క్రికెట్ అభిమానులను అలరించేందుకు ఐపీఎల్ 2024 సిద్ధమైంది. మార్చి 22 నుంచి 17వ సీజన్ ప్రారంభం కానుంది. గత 2-3 సీజన్లుగా టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై అందరి దృష్టి ఉండగా.. ఈసారి భారత్ కెప్టెన్ రోహిత్ శర్మపై ఉంది. ముంబై ఇండియన్స్ జట్టును ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలబెట్టిన హిట్‌మ్యాన్.. ఐపీఎల్ 2024లో హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో ఆడనుండటమే ఇందుకు కారణం. కెప్టెన్సీ బాధ్యత లేని రోహిత్.. కేవలం బ్యాటర్‌గా మాత్రమే బరిలోకి దిగనున్నాడు. ఈ నేపథ్యంలో హిట్‌మ్యాన్ ఎలాంటి ప్రదర్శన చేస్తాడు? అని అందరిలో ఆసక్తి నెలకొంది. ఐపీఎల్ 2024 మినీ వేలం సమయంలో గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌కి హార్దిక్ పాండ్యా వచ్చిన విషయం తెలిసిందే. ఆపై ముంబై జట్టు పగ్గాలు రోహిత్ శర్మ నుంచి హార్దిక్‌కు వెళ్లాయి. టోర్నీలో ముంబైని తిరుగులేని జట్టుగా నిలబెట్టిన రోహిత్‌ను ఇలా తప్పించడంపై అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే ముంబై భవిష్యత్ కోసమే హార్దిక్‌కు జట్టు పగ్గాలు ఇచ్చామని ఫ్రాంచైజీ స్పష్టం చేసింది. దాంతో ఫాన్స్ కూడా కాస్త శాంతించారు. ఏదేమైనా ప్రస్తుత సీజన్‌లో హార్దిక్ కెప్టెన్సీలో హిట్‌మ్యాన్ ఆడాలి. గత రెండు సీజన్‌లలో రోహిత్ శర్మ బ్యాట్‌తో పెద్దగా రాణించలేదు. ఐపీఎల్ 2023లో 16 మ్యాచ్‌లు ఆడిన రోహిత్.. 332 పరుగులే చేశాడు. అంతకుముందు సీజన్‌లో 268 పరుగులే చేశాడు. కెప్టెన్సీ బాధ్యతలు బ్యాటింగ్‌పై ప్రభావం పడిందని విశ్లేషకులు పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం రోహిత్‌కు కెప్టెన్సీ బాధ్యతలు లేవు. దీంతో బ్యాటింగ్‌లో ఎలాంటి ఒత్తిడి ఉండదు కాబట్టి హిట్‌మ్యాన్ చెలరేగే అవకాశం ఉంది. గత ఏడాది కాలంగా రోహిత్ ఫామ్ మీదున్నాడు. సెంచరీలతో చెలరేగుతున్నాడు. అదే ఫామ్ ఐపీఎల్ 2024లో కూడా కొనసాగించాలని ఫాన్స్ కోరుకుంటున్నారు. జట్టుకు టైటిల్ అందించడంలో రోహిత్ కీలకపాత్ర పోషించి.. తన సత్తా ఏంటో చూపించాలని అభిమానులు ఆశిస్తున్నారు. విరాట్ కోహ్లీ గతంలో ఆర్సీబీ కెప్టెన్సీ బాధ్యతలు వదిలేశాక రెచ్చిపోతున్న విషయం తెలిసిందే.



EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com